జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 270 | హైదరాబాద్, జులై 21 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# తెలంగాణలో ధాన్యం కొనుగోలు..

## కేసీఆర్ సర్కార్‌పై కేంద్రమంత్రి ఫైర్

న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: ధాన్యం కొనుగోళ్లపై తెలంగాణ ప్రభుత్వం రాజకీయం చేస్తోందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ధ్వజమెత్తారు. రాజకీయ ఎజెండాతోనే కేంద్రంపై తెలంగాణ ప్రభుత్వం నిందలు వేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వానికి రాజకీయాలే ముఖ్యమని, రాష్ట్ర సీఎం, మంత్రులు అసభ్యంగా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులపై టీఆర్ఎస్ నేతల విమర్శలు బాధాకరమన్నారు. తమకు వ్యతిరేకంగా మాట్లాడితే ఒరిగేది లేదని, కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. తెలంగాణ సర్కార్ బాధ్యతా రహిత్యంగా వ్యవహరి ంచిందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుతోనే పేదలకు బియ్యం అందడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



తప్పులకు రైతులను బలి చేయడం సరి కాదని భావించి వెంటనే వడ్లు, బియ్యం సేకరణకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ధాన్యం సేకరణపై ఎఫ్‌సీఐ తెలంగాణకు క్లియరెన్స్ ఇస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ మిల్లుల్లో నిల్వ సౌకర్యాలు సరిగా లేవని పీయూష్ గోయల్ విమర్శించారు. ఎన్నిసార్లు లేఖ రాసినా తెలంగాణ ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. తెలంగాణ మిల్లుల్లో రైస్ స్టాక్ నిల్వలు సరిగా లేవని అన్నారు. మిల్లుల్లో అక్రమాలు జరిగాయని అందుకే ఈ చర్చ తీసుకున్నామని తెలిపారు. తమ చర్చల వల్లే ఇప్పుడు బియ్యం సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్, మే నెలలో బియ్యం ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేశారన్నారు.

### వడ్ల కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్.. నేరుగా ఎఫ్‌సీఐ కొంటుందన్న మంత్రులు



తెలంగాణలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై ప్రతిష్ఠంభన తొలగించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ధాన్యం సేకరణకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, కిషన్ రెడ్డి ఓ కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో పండిన ధాన్యం సేకరణలో జాప్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్న కేంద్ర మంత్రులు నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించేందుకు ఎఫ్‌సీఐకి ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రైతుల నుంచి ధాన్యంతో పాటు బియ్యాన్ని కూడా సేకరించేందుకు త్వరలోనే ఎఫ్‌సీఐ రంగంలోకి దిగుతుందని ప్రకటించారు.

# శ్రీలంక కొత్త అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే



శ్రీలంక, ప్రజాపాలన ప్రతినిధి: లంకాధిపతుల స్వార్థప్రయోజనాలకు బలైపోయిన శ్రీలంక వాసుల ఆగ్రహం గత కొన్నికెలలుగా మండుతూనే ఉంది.దాంతో అటు ప్రధాని, ఇటు అధ్యక్షుడు దేశం వది పారిపోవడమే కాదు తమ పదవులను రాజీనామాలు చేసి ప్రజలు కంటికి కనిపించకుండా ఎక్కడో దాకున్న వైనం ప్రపంచ దేశాలనే ప్రశ్నల పరంపర లోనికినెట్టేసింది.తీవ్ర సంక్షోభానికి కారణమైన పరిస్థితుల నుంచి ప్రస్తుతం శ్రీలంక తిరిగి కొత్త జీవితం ప్రారంభించనుంది.తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్లాడుతోన్న శ్రీలంకలో కొత్త నాయకత్వం కొలువుదీరబోతుంది.దేశ నూతన అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు జరిగిన ఓటింగ్ లో రణీల్ విక్రమ్ సింగ్ స్పష్టమైన ఆధిఖ్యాన్ని సాధించారు.తాజ సమాచారం ప్రకారం ఈ ఓటింగ్‌లో పాల్గొనేందుకు మాజీ ప్రధాని మహింద రాజపక్స కూడా నేడు ఓటింగ్ లోపాల్గొన్నట్లు తెలుస్తుంది.తాజాగా అధ్యక్ష ఎన్నికల బరిలో విక్రమ్ సింఘేతోపాటు మరో ఇద్దరు పోటీలో ఉన్నారు.అధికార పార్టీ శ్రీలంక ఎస్ఎల్‌పీపీ వర్గానికి చెందిన దులస్ అలహాప్పెరుమాతో పాటు వామపక్ష పార్టీ జనతా విముక్తి పెరమున నాయకుడు అనూర కుమార దిశనాయకే కూడా పోటీ చేసారు.ప్రస్తుతం శ్రీలంక పార్లమెంట్‌లో మొత్తం 225 మంది సభ్యులుండగా, ఇందులో అధికార ఎస్ఎల్‌పీపీ బలం 101, ఎస్‌జేబీ సంఖ్యా బలం 50గా ఉంది. (మిగతా 2లో..)

# ధరలు తగ్గించాలి, కేంద్రం వైఖరి మార్చుకోవాలి..

## నిత్యావసరాలతో ఢిల్లీలో టీఆర్ఎస్ ఎంపీల ఆందోళన



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విపక్షాలు మండిపడ్డాయి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, జీఎస్టీ పెంపునకు వ్యతిరేకంగా పలు ప్రతిపక్ష పార్టీలు నిరసనకు దిగాయి. బుధవారం ప్రారంభమైన కొద్దిసేపటికే పార్లమెంట్ ఉభయసభలు వాయిదా పడ్డాయి. ద్రవ్యోల్బణం, జీఎస్టీ పెంపు వంటి కీలక అంశాలపై ప్రతిపక్షాల నిరసనలు, అంతరాయాల మధ్య ఉభయ సభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. అనంతరం సామాన్యుడి నడ్డి విరుస్తున్న ధరల పెరుగుదలను నిరసిస్తూ టీఆర్ఎస్ పార్టీ మూడోరోజూ పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించింది. ఆ పార్టీ పార్లమెంటరీ నేతలు కె. కేశవరావు, నామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీలు కొత్త ప్రభాకర్ రెడ్డి, జోగినపల్లి సంతోష్ కుమార్, కె. ఆర్.సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, బొర్లకుంట వెంకటేష్ నేతకాని, పోతుగంటి రాములు, పసునూరి దయాకర్, మన్నె శ్రీనివాసరెడ్డి, దామోదరరావు, రంజిత్ రెడ్డి, బండి పార్థసారధిరెడ్డి, బీబీ పాటిల్, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర తదితరులు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు ఎంపీలు మల్లికార్జున్ ఖర్గే, అధిర్ రంజన్ చౌదరి, (మిగతా 2లో..)

# కేంద్రం జీఎస్టీ బాదుడుపై ఆందోళనలు..

## పాడి రైతులతో కలిసి టీఆర్ఎస్ నిరసన



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:: పాలు, పాల అనుబంధ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ పన్నుపోటుకు నిరసనగా పాడి రైతులతో కలిసి టిఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన బాట పట్టాయి. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాల క్యానులు, ప్లకార్డులతో ఆందోళనను టిఆర్ఎస్ కార్యకర్తలు చేపట్టారు. కేంద్రంప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదించారు. రైతుల ఆదాయంలో అత్యంత కీలకమైన పాలు, పాల ఉత్పత్తులపై పన్ను విధించడం వలన జరిగే నష్టాన్ని అన్ని జిల్లాల్లో ఆందోళన చేపట్టిన టిఆర్ఎస్ శ్రేణులు రైతులకు వివరించారు. పార్లమెంట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే. కేశవ రావు నేతృత్వంలో టిఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా గళమెత్తారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ వద్ద ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలో నిరసన కార్యక్రమం జరిగింది. మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో పాడి రైతులు, మహిళల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. పసిపిల్లలు తాగేపాలపై కూడా మోడీ ప్రభుత్వం జీఎస్టీ విధించిన తీరు చూస్తే భవిష్యత్‌లో ఎలాంటి పన్నులను విధిస్తుందో అర్థం కాకుండా ఉందన్నారు. పీల్చే గాలిపై కూడా జీఎస్టీ విధిస్తారని భయంగా ఉందన్నారు.

## రాష్ట్రపతి ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



ఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రపతి ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 11 గంటలకు పార్లమెంటు హాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. తొలుత బ్యాలెట్ పేపర్లను క్రమపద్ధతిలో అమర్చనున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు వాటిని పరిశీలిస్తారు. ఎన్డీఏ అభ్యర్థి ద్రౌపది ముర్ము, విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు వచ్చిన తొలి ప్రాధాన్యత ఓటు ఆధారంగా బ్యాలెట్ పేపర్లను వేరు చేసి టేబుల్?పై ఉన్న ట్రేలలో పెడతారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. తొలుత ఎమ్మెల్యేలు ఆ తర్వాత ఎంపీల బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు. ఎంపీల ఓటు విలువ 700 కాగా.. (మిగతా 2లో..)

## ఓఆర్ఆర్‌పై గ్రీన్ డ్రైవింగ్, ఫలించిన హరితహారం.. హెచ్ఎండీఏ కృషితో పచ్చటి శోభ



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ , ఎండీ–హెచ్‌జీసీఎల్ చేసిన కృషితో ఔటర్ రింగురోడ్డు పచ్చదనంతో కొత్త శోభను సంతరించుకుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. హరితహారంలో భాగంగా విస్తృతంగా నాటిన మొక్కలతో ప్రస్తుత వర్షాకాలంలో ఔటర్ రింగు రోడ్డు పరిసరాలు పచ్చదనానికి నెలవుగా మారాయని, దాంతో వాహన చోదకులు ఆహ్లాదకర వాతావరణంలో గ్రీన్ డ్రైవింగ్‌ను ఎంజాయ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు నాటిన మొక్కలు ప్రస్తుత వర్షాకాలంలో పచ్చదనాన్ని పంచుతున్నాయని, గ్రీన్ డ్రైవింగ్–హైదరాబాద్ పేరు తెచ్చాయని పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# ఈడీ ఎదుట హాజరు కానున్న సోనియా



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ గురువారం ఈడీ విచారణకు హాజరుకానున్నారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమెను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించనున్నారు. సోనియా గతంలోనే ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కరోనా సోకడం, ఆ తర్వాత అనారోగ్యం కారణంగా హాస్పిటల్?లో జాయిన్ కావడంతో సాధ్యం కాలేదు. దీంతో దర్యాప్తు అధికారులు జులై 21న విచారణకు హాజరుకావాలని మళ్లీ సమన్లు పంపారు. ఈ నేపథ్యంలో సోనియా గాంధీ గురువారం ఢిల్లీలోని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ హెడ్ ఆఫీసుకు వెళ్లనున్నారు. సోనియా గాంధీ ఈడీ విచారణ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శలకు పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళనకు సిద్ధమైంది. మోడీ సర్కారు దర్యాప్తు సంస్థలను పావులుగా వాడుకుంటోందని ఆరోపిస్తున్న నేతలు, కార్యకర్తలు ఢిల్లీలోని ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్ ఈడీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లనున్నారు. అనంతరం రాజ్ భవన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టనున్నారు. పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఆందోళన చేపట్టాలని కాంగ్రెస్ సభ్యులు నిర్ణయించారు. వీటితో పాటు వివిధ రాష్ట్రాల్లోని ఈడీ ఆఫీసుల (మిగతా 3లో..)

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్కప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అభివృద్ధి కేసీఆర్ ఎంతో కృషి చేశారు: కొప్పుల



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అభివృద్ధి కేసీఆర్ ఎంతో కృషి చేశారని రాష్ట్ర ప్రజా సంక్షేమ శాఖ మంత్రులు మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తాండూరు నియోజకవర్గంలో రెసిడెన్షియల్ కళాశాలను ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో స్టడీ సెంటర్ల పెంచుటకు కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఒక స్టడీ సెంటర్ ఉండేదని ఇప్పుడు అవి పది పెంచామని అదేవిధంగా నియోజకవర్గాల్లో కూడా కళాశాలను పెంచుతూ వచ్చామని చెప్పారు. స్థానిక సంస్థల నాయకుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చానని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ పి మహేందర్రెడ్డి మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్నప్పు డు ప్రతిపాదనలు పంపించామని అప్పుడు మంజూరైన పనులు ఇప్పుడు జరుగుతున్నాయని చెప్పారు. తాండూర్ లో 18 కోట్ల రూపాయలతో రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం జరిగిందని మరో 18 కోట్ల రూపాయలతో వివిధ పనులకు అభివృద్ధి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరిగాయని తెలిపారు. విద్య మౌలిక సదుపాయాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఒకే అడుగుతే రాదని కొట్లాడితే వచ్చిందని అన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు కల్యాణ లక్ష్మి .షాదీ ముబారక్. రైతుబంధు .దళిత బంధు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. తాండూరు శాసనసభ్యులు రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతం అభివృద్ధి చేస్తున్న సందర్భంలో కరుణ వ్యాధి రావడంతో అనేక రంగాల్లో అభివృద్ధి జరిగిందని కరుణ వ్యాధి పోవడంతో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. జరుగుతున్నాయని అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని చెప్పారు .తాండూరులో ఇండస్ట్రియల్ పార్క్ మంజూరు అయిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తానని చెప్పారు.

## బీఎస్పీ మండల కన్వీనర్ గా నియామక పత్రం అందజేసిన గ్యార మల్లేష్ ఈసీ మెంబర్ చెరుకుర్ రాజు



ఇబ్రహీంపట్నం జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి. బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కమిటీ అత్యవసర సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఈసీ మెంబర్ చెరుకూరి రాజు హాజరయ్యారు. చెరుకూరి రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర పార్టీలు ప్రజలకు విద్యా వైద్యం, ఉపాధి లేకుండా చేస్తూ అడ్డగోలుగా ధరలు పెంచుతూ మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేసి మళ్ళీ బానిసలుగా చేసే కుట్రలను తిప్పికొట్టాలని డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల బ్రతుకులల్లో వెలుగులు నింపేందుకు తన ఐపీఎస్ పదవిని సైతం త్యాగం చేసి ఈ తెలంగాణ ప్రజల కోసం బీఎస్పీ లో చేరారని, వచ్చే ఎలక్షన్స్ లో బిసిలకు 70 టికెట్లిచ్చి అసెంబ్లీ పంపాలని గ్రామ గ్రామాల్లో సమస్యల్ని తెలుసుకుని పరిష్కరించడానికి బహుజన రాజ్యాధకార యాత్ర చేస్తున్నారని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీ, అగ్రవర్ణ పేదలు సైతం %దూా% బీఎస్పీ పార్టీలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో..అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బొళ్ళ గణేష్ ముదిరాజ్ అసెంబ్లీ కోశాధికారి కొండ్రు రఘుపతి , అబ్దుల్లాపూర్ మెట్ మండల కన్వీనర్ బంగారి మైసయ్య తూర్కయంజాల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మేతరి కుమార్ గారు, కప్పాడు ప్రశాంత్ , జీవన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయించడం గొప్ప విషయం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :పాత తాండూరులోనిజం సాయఉ రుసు లో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ స్వప్న పాల్గొన్నారు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయించడం గొప్పవిషయం అని అక్కడి ప్రజలు మహేందర్రెడ్డి ని వేడుకున్నారు అదేవిధంగా తాండూరులో మైనార్టీ గురుకుల పాఠశాల నిర్మాణం జరిగి పొందడం సంతోషకరమని అన్నారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామీణ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

### ఎన్ఐఆర్డిపిఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిమన్కర్ దిగంబర్





వికారాబాద్ బ్యూరో 20 జూలై ప్రజాపాలన : జాతీయ ఉపాధి హామీ పనుల అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చామని ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిమన్కర్ దిగంబర్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి, కార్యదర్శి మర్రి షాహేందర్ రెడ్డి, ఎంపీపీ కామిడి చంద్రకళ కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో మల్లి సత్తయ్య, ఎంపీ ఓ నాగరాజుల సమక్షంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ రాజేంద్రనగర్ నుండి 35 మంది చతిస్గఢ్ బీహార్ జార?ండ్ జమ్మూ అండ్ కాశ్మీర్ గుజరాత్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ హర్యానా రాష్ట్రాల నుండి శిక్షణ బృంద సభ్యులు వచ్చారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో ఎలా అమలవుతున్నాయో పులుమద్దిలో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా తెలుసుకున్నారు. గ్రామంలో మల్టీ లెవెల్ అవెన్యూ ప్లాంటేషన్, ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనం, తడి పొడి చెత్త నిర్వహణ కేంద్రం, కమ్యూనిటీ ప్లాంటేషన్, వైకుంఠధామం, గ్రామ నర్సరీ, గ్రామంలోని రైతు విక్రం రెడ్డి పొలంలో కూరగాయల పందిరి, పశువుల పాక మరియు బృహత్ పల్లె ప్రకృతి వనం లను పరిశీలించారు. జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ రాజేందర్ నగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిమన్కర్ దిగంబర్ నేతృత్వంలో శిక్షణ పొందుతున్న పలు రాష్ట్రాలకు చెందినవారు. వీరిలో బీడీవోలు, డిపిఓ లు, డిఆర్డిఓలు ఉన్నారు. గ్రామంలో చేసిన పనులన్నీ అద్భుతంగా చేశారు అని గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రశంసించారు. సర్పంచ్ మరియు వారి కార్యవర్గం అద్భుతంగా గొప్పగా పనిచేస్తుందని అభినందించారు. గ్రామపంచాయతీ ఆఫీస్ కార్యాలయంలో ఉపాధి హామీకి సంబంధించిన ఏడు రిజిస్టర్ లను తనకి తనాఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాచుపల్లి అనసూయ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ నల్ల అమృతమ్మ చంద్రయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నవీన్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్స్ భీమయ్య, రవి ,ఝాన్సీ, ఉపాధి హామీ మేట్ కిష్టయ్య, పంచాయితీ కార్మికులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 24న కెవిపిఎస్ ద్వితీయ మహాసభలు

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్




ఆసిఫాబాద్ జిల్లా జూలై 20 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఈ నెల 24న జిల్లా కేంద్రంలో కెవిపిఎస్ ద్వితీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దినకర్ మాట్లాడుతూ కేబీ జిల్లా వ్యాప్తంగా 150 మంది ప్రతినిధులతో మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు దళితుల సంక్షేమం అభివృద్ధికి అనేక పథకాలు వాగ్దానాలు చేసి నేడు ఒకటి కూడా అమలు చేయడం లేదన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కలగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు జాడి మల్లయ్య మాట్లాడుతూ దళిత బంధు పథకం మొదటి విడతగా నియోజకవర్గానికి 100మంది కి ఇచ్చి చేతులు దులుపుకున్నారని, రెండో విడతలో 5 వేల మంది దళితులకు పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. మనువాద పాలిత ప్రాంతాలలో దళితులపై గిరిజనులపై దారుణంగా దాడులు, హత్యలు, చేస్తున్నారని అన్నారు. విద్య ఉపాధి వైద్యం కొరకై భవిష్యత్తులో మహా సభలో చర్చించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు ప్రసాద్, ఆనంద్ లు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### వామపక్షాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




ఆసిఫాబాద్ జిల్లా జులై20(ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రభుత్వ విద్యా రంగ సంస్థలు పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాలు పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఆధ్వర్యములో విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, నాయకులు మహబూబ్ అయూబ్, మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా సరైన విద్య ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించాలని, మధ్యాహ్న భోజన ఈ పథకానికి నిధులు పెంచాలని, కార్పొరేట్ ప్రైవేట్, విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ ఇవ్వాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు అధ్యక్షుడు రమేష్, కళ్యాణ్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



మధిర రూరల్ జులై 20 ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ పారుపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదగా రాతపుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పారుపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ అవసరమైన నోటు పుస్తకాలను అనేక సంవత్సరాలుగా పీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు విశ్రాంత ఉపాధ్యాయులు కాలం వీరభద్రం పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, కంచపోగు ఆదామ్, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, వేము రాములు, బానోత్ బావసింగ్, గుంటుపల్లి రమాదేవి, లక్ష్మి, వేములపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




మధిర జులై 20 ప్రజా పాలన ప్రతినిధివిద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్ మండలంలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ పిడిఎస్యు జిల్లా కోశాధికారి ఆకుల కిరణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు అందించలేద న్నారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి విద్యార్థులకు రెండు జతలు యూనిఫాం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క విద్యార్థిని కూడా యూనిఫామ్స్ ఇవ్వలేదని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్లు పోస్టులు భర్తీ చేయలేదని, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి కోసం మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టినట్లు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆచరణలో ఎక్కడ అమలు కాలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను పూర్తి చేయలేదని గత రెండు సంవత్సరాల నుంచి విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేయలేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు యంగల ఉజ్వల్ కొంగర నరేంద్ర మండల నాయకులు వంశీ సాయి వెంకట్ గోపి నవీన్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

జనాభా ఆధారంగా ఆయా రాష్ట్రాల ఎమ్మెల్యేల ఓటు విలువ ఉంటుంది. ఎంపీలు బ్యాలెట్ పేపర్లపై తన ప్రాధాన్యత ఓటును గ్రీన్ పెన్నుతో, ఎమ్మెల్యేలు పింక్ పెన్నుతో గుర్తించారు. పార్లమెంటు హౌస్‌లోని రూం నెంబర్ 73లో మీడియా స్టాండ్ ఏర్పాటు చేశారు. ఒక్కో రాష్ట్ర ఎమ్మెల్యేల ఓట్లు లెక్కించిన అనంతరం ట్రెండ్స్ వెలువరించనున్నారు. సాయంత్రానికి తుది ఫలితం వెలువడే అవకాశముంది.

# శ్రీలంక కొత్త అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా ఎన్నికవ్వాలంటే 113 మంది సభ్యుల మద్దతు అవసరం. తాజా సమాచారం ప్రకారం శ్రీలంకలో ప్రధాని పదవితోపాటు, తాత్కాలిక అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న రణీల్ విక్రమ్ సిఘే పై ఎంపీలు విశ్వాసనీయత ప్రకటించారు. దాంతో ఆయనకు 134 ఓట్లు ఇచ్చి శాస్వత అధ్యక్షుడి ఎన్నికకు క్లారిటీ ఇచ్చారు. అధ్యక్ష ఎన్నిక అనంతరం ప్రధానిని కూడా ఎన్నుకోనున్నట్లు సమాచారం. అయితే ప్రధానిగా విపక్ష నేత సాజిత్ ప్రేమదాస పేరు బలంగా వినిపిస్తోంది.

## ఓఆర్ఆర్‌పై గ్రీన్ డ్రైవింగ్, ఫలించిన హరితహారం.. హెచ్ఎండీఏ కృషితో పచ్చటి శోభ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు పచ్చదనంతో కలకలలాడుతున్న ఔటర్ రింగురోడ్డు పరిసరాల ఫోటోలను ట్వీట్టర్‌కు ట్యాగ్ చేశారు. ఈ ట్వీట్‌ను మంత్రి కేటీ. రామారావు, హరితహారం కార్యక్రమానికి ట్యాగ్ చేశారు.

## ధరలు తగ్గించాలి... కేంద్రం వైఖరి మార్చుకోవాలి..

(మొదటి పేజీ తరువాయి)

డీఎంకే, ఎన్సీపీ ఎంపీలు కనిమొళి, సుప్రియా సూలేతో పాటు ఇతర విపక్షాల ఎంపీలూ ఈ ఆందోళనలో పాల్గొన్నారు. సిలెండర్ల కటౌట్లు, పాలు ప్యాకెట్లతో పాటు నిత్యావసర వస్తువులను పట్టుకుని ప్లకార్డులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలపై మోపిన ధరలు, పన్నుల భారాన్ని తగ్గించాలని ఎంపీ నామా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సమానంగా పెంచుతున్న గ్యాస్, డీజిల్, పెట్రోలు ధరలు ఆమోదయోగ్యం కాదని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పేద, మధ్యతరగతి ఇవి 'అచ్ఛే దినా లేక 'చచ్చే దినా అని ఆయన ప్రశ్నించారు. ఎల్పీజీ సిలెండర్‌పై ధరల పెంపును వెనక్కి తీసుకోవాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించడంతో సభలను గురువారానికి వాయిదా వేశారు.

## చెట్ల నరికివేతపై ఏసీపీ పొంతనలేని సమాధానం




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం హరిత హారాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ హరిత తెలంగాణగా మార్చేందుకు కృషి చేస్తుంటే పంజాగుట్ట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో చెట్లను నరికి వేస్తున్నారు. సుమారు 30 ఏండ్లకు పై పడ్డ భారీ వృక్షాలను నేలమట్టం చేశారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారుల బృందం ఏసీపీ కార్యాలయానికి వచ్చి వివరాలు సేకరించారు. భారీ వృక్షానికి సంబంధించిన చెట్టు కొమ్మలు విరిగి పడుతుండడంతో వాటిని తొలగించాలని ఆదేశించామని చెప్పారు. కానీ కింది స్థాయి సిబ్బంది మరోలా అర్థం చేసుకొని చెట్లను పూర్తిగా తొలగించి ఉండవచ్చునని ఏసీపీ పొంతన లేని సమాధానం చెప్పడంతో అటవీ అధికారులు విస్మయానికి గురయ్యారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిన అనంతరం కేసు నమోదు చేస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

# కడెం ఆయకట్టు రైతులు అయోమయం..

## వరి నార్లు వేయాలా..? ఇంకా వేసి చూడాలా?

## ఎటూ తేల్చుకోలేని ఆయకట్టు వరి రైతులు

## మౌనంగా అధికారులు, స్పష్టత ఇవ్వలేని నాయకులు

**( భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టు అతలాకుతలం అయింది. వరదల్లో భారీ వృక్షాలు కొట్టుకు వచ్చి తలుపులను 'డి' కొట్టాడంతో డ్యామేజ్ అయ్యింది. కరెంటు మోటార్లు చెడిపోయాయి. పునరుద్ధరణ పనులపై నిపుణుల బృందం పరిశీలించి నివేదిక ఇచ్చింది. పనులు వేగవంతం అయితే కొద్దీ రోజుల్లో సమస్య పరిష్కరించవచ్చు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించవచ్చు. అయితే ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.**

**.. ఒక ఇరిగేషన్ అధికారి.)**



మంచిర్యాల బ్యూరో, జులై 20 ప్రజా పాలన: సాగు నీటి విషయంలో కడెం ఆయకట్టు క్రింద ఐదు మండలాల రైతులు ఆందోళన పడుతున్నారు. వరదల తీవ్రతతో కడెం ప్రాజెక్ట లోతట్టుప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాగ ఇప్పుడు వానకాలం పంటకు సాగునీరు అందించే విషయంలో అధికారుల నుంచి గానీ రాజకీయ నాయకుల నుంచి కానీ ఒక భరోసా తో కూడిన హామీ లభించక పోవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. నార్లు వేసుకోవాలా..? ఇంకా వేచి చూడాలా..? లేదా వానాకాలం పంటను విడిచి పెట్టాలా..? అనే సందిగ్ధంలో ఆయకట్టు రైతులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రకటన పై రైతులు ఆశతోఎదురు చూస్తున్నారు. వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చే రాజకీయ నాయకులను సాగునీటి విషయం అడుగు తున్నారు.. తమకేం తెలియదని వారు చెప్పడంతో రైతుల్లో మరింత ఆందోళన మొదలయ్యింది.

### బీడు భూములు గా మారనున్న ఆయకట్టు ప్రాంతం..?

కడెం కెనాల్ ద్వారా జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండల వరకు దాదాపుగా 69 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. వానల కంటే ముందు అలికిన వడ్లు వర్షాలకు బుడ్డిపోయి మొలకెత్తలేదు. వర్షాల వల్ల ఆలస్యమైన మరోసారి నార్లు వేసుకుందామని సిద్ధమవుతున్న నేపథ్యంలో కడెం ప్రాజెక్టు కింద సాగు నీరు వచ్చే పరిస్థితి లేదని స్థానికంగా అనధికారిక చర్చ జరుగుతోంది. అయినప్పటికీ బహుషత్తు మీద భరోసాతో కొందరు రైతులు రెండవసారి వరినార్లు అలికారు. ఇప్పుడు వరి పంటకు కడెం కెనాల్ ద్వారా నీళ్ళు వస్తాయా రావా అనే ఆందోళన రైతుల్లో మొదలైంది.

### అధికారులు, నాయకులు స్పందించాలి

ప్రాజెక్టు పరిస్థితి పై అధికారులు ఒక అంచనా వేశారు. నిపుణుల బృందం పర్యటించి రిపోర్ట్ కూడా అందజేసినట్లు సమాచారం. కడెం ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి ఒక స్పష్టమైన నిర్ణయం ప్రకటించి రైతులకు భరోసా ఇవ్వాల్సి ఉంది. ప్రాజెక్టు పునరుద్ధరణ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉంటే రైతుల్లో ధైర్యాన్ని నింపాలి. వానాకాలం వరి పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలపై లేదా వర్షాకాలానికి అనువైన పంటలు పండించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలి. రోజురోజుకు కాలం కరిగిపోతోంది. పంటకు సమయం మించి పోతుంది. ప్రభుత్వం మౌనంగా ఉండటం రైతులకు మరింత నష్టదాయకం అని రైతులు పేర్కొంటున్నారు. అతి త్వరలోనే ముఖ్యమంత్రి తీపికబురు అందజేస్తారని కడెం రైతులు ఆశపడుతున్నారు. మరి పాలకులు ఏలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూద్దాం.

### గోదావరి పాలవుతున్న కడెం ప్రాజెక్టు నీరు




కడెం ప్రాజెక్టు సామర్థ్యం 700 అడుగులు కాగా ప్రస్తుతం 678.600 అడుగులకు చేరింది. వర్షాలు కురిసి వరదలు వచ్చినప్పుడు సామర్థ్యంకు మించి 707 అడుగుల వరదలు వచ్చాయి. దీంతో ప్రాజెక్టు 18గేట్లు ఎత్తెశారు. ఇప్పుడు గేట్లు దింపడానికి మొరాయిస్తున్నాయి. ప్రాజెక్ట్ లోకి వచ్చిన నీరు వచ్చినట్టే గోదావరి పాలవుతోంది. బుధవారం సాయంత్రం నాటికి 6,936 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు రాగా 13,105 క్యూసెక్కుల నీరు గోదావరి లోకి వృధాగా పోతుంది.

# వన్‌టైమ్ స్కీంను సద్వినియోగం చేసుకోండి

**అక్టోబర్ 31లోపుచెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ**




హైదరాబాద్ : పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిలను త్వరితగతిన రాబట్టేందుకు ప్రవేశపెట్టిన వన్‌టైమ్ స్కీమ్ (ఓటీఎస్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ నగరవాసులకు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2021-22 సంవత్సరానికి పేరుకుపోయిన బకాయిలను అక్టోబర్ 31లోపు ఒకేసారీ చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే నగరప్రజలు తమ ఇళ్లకు సంబంధించి ప్రాపర్టీ టాక్స్ ఐడెంటిఫికేషన్ నెంబర్ (పీటీఐఎన్) అప్‌డేట్ చేసుకోని వారు వెంటనే చేసుకోవాలని సూచించారు. సర్కార్ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిపోందాలని సూచించారు.

## ఈడీ ఎదుట హాజరు కానున్న సోనియా

(మొదటి పేజీ తరువాయి)

ఎదుట కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు. నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విచారించింది. దాదాపు ఐదురోజుల పాటు ప్రశ్నించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను కొనుగోలుకు కాంగ్రెస్ పార్టీ నిధులను దుర్వినియోగం చేశారంటూ బీజేపీ నేత సుబ్రమణ్య స్వామి 2012లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేసు పెట్టారు. యంగ్ ఇండియన్ ప్రైవేట్ కంపెనీ ద్వారా యూపీ, ఢిల్లీతో పాటు పలు ప్రాంతాల్లోని రూ. 1,600 కోట్ల విలువైన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ఆస్తులను స్వాధీనం చేసుకున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్ లిమిటెడ్ ఆర్థిక ఇబ్బందులతో గతంలోనే మూతపడింది.

## బెంగాల్‌లో కల్తీసారా కాటుకు ఏడుగురు బలి..

**మరికొందరి పరిస్థితి విషమం**

కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో కల్తీసారా కాటుకు ఏడుగురు బలయ్యారు. హౌరాలో కల్తీసారా తాగడంతో వీరంతా మృతి చెందగా.. మరో ఆరుగురు అస్వస్థతకు గురయ్యారు. హౌరా జిల్లాలోని ఘుసూరీ అనే ప్రాంతంలో బుధవారం ఉదయం ఈఘటన జరిగింది. అయితే పోలీసులకు సమాచారం ఇవ్వకుండానే... మృతుల్లో కొందరికి అంత్యక్రియలు నిర్వహించారని అధికారులు చెబుతున్నారు. అస్వస్థతకు గురైన పలువురు చికిత్స పొందుతున్నారని తెలిపారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. షాపు ఓనర్‌ను అరెస్టు చేశామని తెలిపారు. ఆల్కహాల్ శాంపిల్స్‌ను కెమికల్ పరీక్షల నిమిత్తం పంపామని, పోస్టుమార్టం తర్వాతే మృతికి కారణాలను వెల్లడిస్తామని హౌరా పోలీస్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ త్రిపాఠి తెలిపారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# విపక్షాల అనైక్యత... బలపడుతున్న కమలం

న్యూఢిల్లీ, జూలై 20, :విపక్షాల ఐక్యత విచ్ఛిన్నమైపోయింది. రాష్ట్రపతి ఎన్నికలో అధికార పక్షాన్ని ఎదుర్కోవడంలో ప్రతిపక్ష పార్టీలు ఏకతాటిపైకి రావడంలో విఫలమయ్యాయి. విపక్షాలన్నీ కలిపి నిలబెట్టిన అభ్యర్థికి తామే పూర్తిస్థాయి మద్దతును అందివ్వలేకపోయాయి. అంతే కాకుండా ముందు ముందు కూడా తాము ఏకతాటిపైకి రావడం, కలిసి కమలాన్ని ఢీకొనడం సాధ్యమయ్యే పని కాదని చెప్పకనే చెప్పేశాయి.దీంతో ఎవరు ఎన్ని కబుర్లు చెపపినా విపక్షాల ఐక్యత ఎండమావి వంటిదేనని తమ చేతలతో మరోసారి రుజువు చేసేశాయి. జాతీయ, ప్రాంతీయ పార్టీలు కలిసి సమావేశం నిర్వహించినా.. అభ్యర్థిని ప్రకటించినా.. ఆ అభ్యర్థి తనకు మద్దతునిచ్చే పార్టీలను కలిసినా.. అవి చివరికి వచ్చే సరికి ఎవరిదారి వారిదే అన్నట్లుగా చీలిపోయాయి. ఎంతలా అంటే బిజెపి నాయకత్వంలని ఎన్డీఏ కూటమి నిలిపిన రాష్ట్రపతి అభ్యర్థికే తమ మద్దతు అంటూ విపక్షాల్లోని కొన్ని పార్టీలు బహిరంగంగా ప్రకటించేశాయి. 2024లో జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలలో కూడా కాషాయ పార్టీని గట్టిగా ఎదుర్కొనే విషయంలో విపక్షాలు కలిసి సాగుతాయన్న నమ్మకాన్ని ఆ పార్టీలన్నీ కలిసికట్టుగా వమ్ము చేశాయి. రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడకముందే విపక్షాల నేతలు పోటా పోటీగా బిజెపియేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే ఈ ప్రయత్నాలు ఎవరికి వారు వేర్వేరుగా చేశారు. బిజెపిని నిలువరించాలన్న ఉద్దేశం కంటే విపక్షాల ఐక్య కూటమికి నాయకత్వం వహించాలన్న తహతహే వాటిలో అధికంగా కనిపించింది. బిజెపియేతర పార్టీలతో కూటమి, అని థర్డ్ ఫ్రంట్ అని సంకేతాలిచ్చారు. ముఖ్యమంత్రులతో డిల్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని కూడా ప్రకటించారు. కానీ, నిర్వహించలేదు. చివరకు బిజెపి అభ్యర్థికే మద్దతు ప్రకటించి తమ మధ్య సఖ్యతలేదంటూ పరోక్షంగా వెల్లడించారు. చివరకు రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించే ముందు ప్రతిపక్షాలతో అధికార పక్షం ఓ మారు సంప్రదిస్తే మేము ఆలోచించే వాళ్ళం.. అని ప్రకటన చేసి తమలోని సమన్వయలోపాన్ని కనిపించకుండా జాగ్రత్త పడ్డాయివిపక్షాల తరపు రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో సయోధ్య కుదరలేదు. శరద్ పవార్ ను అభ్యర్థిగా పలువురు ప్రతిపాదించినా.. ఆయన పోటీకి ససేమిరా అన్నారు. దీంతో మరో అభ్యర్థి కోసం వేట సాగించారు. జూన్ నెలలో జాతీయ, ప్రాంతీయ పార్టీలు దాదాపు 17 రాజకీయ పార్టీలతో డిల్లీలో పశ్చిమ బంగాల్ సిఎం మమతా బెనర్జీ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఎన్‌సీపీ, డీఎంకే, ఆర్‌జేడీ, శివసేన, సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్), నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, జేడీఎస్, ఆర్‌ఎస్‌పీ, ఐయూఎంఎల్, ఆర్‌ఎల్‌డీ, జేఎంఎం పార్టీల నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి మల్లికార్జున ఖర్గే, జైరామ్ రమేశ్, జేడీఎస్ నుంచి హెచ్‌డీ దేవెగౌడ, కుమారస్వామి, ఎన్సీపీ నుంచి శరద్‌పవార్, ప్రఫుల్ పటేల్, ఎస్పీ నుంచి అఖిలేశ్ తదితరులు పాల్గొన్నారు. శిరోమణి అకాళీదళ్, ఆప్?, టీఆర్ఎస్, టిడిపి, వైఎస్సార్‌సీపీ, బీజేడీ పార్టీలు హాజరుకాలేదు. జెఎంఎం, శివసేనలు సమావేశంలో పాల్గొని అనంతరం బిజెపి అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. తటస్థంగా ఉన్న పార్టీలు బిజెపి నిలిపిన అభ్యర్థికి మద్దతును ప్రకటించాయి. దీంతో బిజెపియేతర పార్టీల్లోని కొన్ని పార్టీలు బిజెపికి సానుకూలంగానే నిర్ణయం తీసుకుంటాయనేది పరోక్షంగా సంకేతాలను వెల్లడించినట్టుగా ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీ అవగాహనతో ఏర్పడిన ఝార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ తన మద్దతును బిజెపి రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ముకు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ మద్దతు మాత్రం విపక్షాల అభ్యర్థిగా మమతాబెనర్జీ నిలిపిన యశ్వంత్ సిన్హాకు ప్రకటించిది. మహారాష్ట్రలోనూ శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్ పార్టీలు ఒక జట్టుగా ఉన్నాయి. ఇటీవలి వరకు కూడా ఈ మూడు పార్టీలు కలిపి మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే సిఎంగా ఉండేవారు. కానీ, కాంగ్రెస్, ఎన్సీపిలు మద్దతిచ్చిన అభ్యర్థికి కాదనీ బిజెపి అభ్యర్థికి రాష్ట్రపతి ఎన్నికలో మద్దతు ప్రకటించింది శివసేన.

# యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌లో లుకలుకలు..

## జల శక్తి మంత్రి రాజీనామా..



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని యోగి సర్కార్‌లో లుకలుకలు మొదలయ్యాయి. యోగి పని తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తూ జల శక్తి మంత్రి దినేశ్ ఖతిక్ బుధవారం తన పదవికి రాజీనామా చేశారు. దళితుడ్ని కావడం వల్లే తన పట్ల వివక్ష చూపుతున్నారని, తన మాట వినడం లేదంటూ కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాకు పంపిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా జలశక్తి శాఖలో జరిగిన బదిలీల్లో అవినీతి జరిగిందని లేఖలో పేర్కొన్నారు. వంద రోజులుగా తనుకు ఎలాంటి పని అప్పగించడం లేదని, దళితుడ్ని కాబట్టే తనకు ఎలాంటి ప్రాధాన్యత లేదని, తనను ఏ సమావేశానికి పిలవడం లేదని, తన మంత్రిత్వ శాఖ గురించి బాధ్యతలు తనకు అప్పగించలేదని, తనను అసలు మంత్రిగానే చూడటం లేదని, దీంతో అసంతృప్తితో తాను రాజీనామా చేస్తున్నట్లు దినేశ్ తెలిపారు. ఆయన రాజీనామాపై మాట్లాడేందుకు పార్టీ ప్రయత్నిస్తోందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కాగా, మరో మంత్రి జితిన్ ప్రసాద కూడా ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. తన బృందంలోని ఓ అధికారిని మంగళవారం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సస్పెండ్ చేయడంతో ఆయనపై ఈ మాజీ కాంగ్రెస్ నేత గుర్రుగా ఉన్నారని సమాచారం. అయితే యోగి సర్కార్ పనితీరు పట్ల విసుగు చెంది.. బహిరంగంగా అసంతృప్తి బయటపడుతుండటంతో జితన్ ప్రసాద.. బిజెపి అధిష్టానంతో ఢిల్లీలో సమావేశమైనట్లు సమాచారం.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 21, జులై 2022

## అధ్యక్షస్థానంలో ద్రౌపది, ఆదివాసీల్లో ఆశలు!

తనను రాష్ట్రపతి పదవికి ఎంపిక చేయడం పట్ల దేశంలోని 10 కోట్ల మంది ఆదివాసీలు ఎంతో ఆనందం పొందారని ద్రౌపది ముర్ము రెండు రోజుల క్రితం పార్లమెంట్ భవనంలో ఎన్డీఏ ఎంపీలతో మాట్లాడుతూ అన్నారు. ఒక ఆదివాసీ మహిళను, అంతకు ముందు ఒక దళిత నేతను రాష్ట్రపతిగా ఎంచుకోవడం దేశ రాజకీయాల్లో మంచి పరిణామమే, సందేహం లేదు. అయితే ఈ నియామకాల వల్ల ఆదివాసీలు, దళితుల జీవితాల్లో ఏమైనా మార్పులు వచ్చాయా అన్నది చర్చనీయాంశం. నిజానికి ద్రౌపది ముర్ము జార?ండ్ గవర్నర్‌గా ఉన్నప్పుడు న్యాయమూర్తుల సమావేశంలో మాట్లాడుతూ సామాజిక న్యాయం ఇంకా సామాన్యుల చేరువలోకి రాలేదని, ముఖ్యంగా ఆదివాసీలకు తగిన న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పుడు రాష్ట్రపతిగా పదవీ స్వీకారం చేసిన తర్వాత రాజ్యాంగం తనకు నిర్దేశించిన బాధ్యతల ప్రకారం వ్యవహరిస్తానని ఆమె అంటున్నారు. రాజ్యాంగంలో ఆదివాసీల ప్రయోజనాల పరిరక్షణకు ఉన్న ప్రత్యేక నిబంధనలను నిజంగా అమలు చేస్తే అంతకంటే కావల్సింది ఏమీ ఉండదు.తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదివాసీల ధైర్యసాహసాలకు ప్రతీక ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివర్ణించారు. గిరిజనుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలను తీసుకుంటున్నదని ఆయన చెప్పారు. రాజ్యాంగాధినేతలు చెప్పే ఆదర్శాలకూ, వాస్తవాలకూ ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ఆదివాసీల హక్కులకోసం రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక ప్రత్యేక నిబంధనలు ఇవాళ ఉల్లంఘనకు గురవుతున్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. షెడ్యూల్డు ప్రాంతాల్లో పంచాయతీ విస్తరణ చట్టం(పెసా), అటవీ హక్కుల చట్టం, భూసేకరణ చట్టం మొదలైనవి ఉల్లంఘనకు గురయ్యాయి. గనులు, ఖనిజ వనరుల చట్టానికి కేంద్రం ప్రతిపాదించిన సవరణలు ఈ చట్టాలను ఉల్లంఘించడమే కాక, జాతీయ ప్రయోజనాలను విస్మరించి ప్రైవేట్ మైనింగ్ యజమానుల ప్రయోజనాలకు అనుకూలంగా రూపొందించారని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ ఇటీవల కేంద్ర కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబాకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం గత నెల 28న నోటిఫై చేసిన అటవీ సంరక్షణ నిబంధనలు అటవీ హక్కుల చట్టాన్ని కాలరాచాయని, ప్రాజెక్టు అనుమతుల విషయంలో గ్రామసభల పాత్ర లేకుండా చేశాయని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. పార్లమెంట్ సమావేశాలు లేనప్పుడు ఇంత విస్తృత మార్పులు చేయడం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ బాధ్యతలనుంచి తప్పించుకోవడమేనని విమర్శలు వచ్చాయి. కార్పొరేట్లు అడవులను ఆక్రమించుకోవడానికే ఈ నిబంధనలు తీసుకొచ్చారని ఆరోపించినవారున్నారు. ఆదివాసీల ప్రయోజనాలు దెబ్బతినడం మాత్రమే కాదు, వారు తీవ్ర దారుణాలకు లోనవుతున్నారని దేశంలో జరుగుతున్న ఘటనలు పరిశీలించిన వారికి అర్థమవుతుంది. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల సందర్భంగా తరిచి చూస్తే గత పదేళ్లలో ఆదివాసీల పట్ల 80 వేల నేరాలు జరిగాయని తెలుస్తుంది. వారిపై 2020లో 8,272 దారుణాలు జరిగాయని జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో తెలిపింది. ఇక నమోదు కాని దారుణాల సంగతి చెప్పలేము.డీ%--%నోటిఫైడ్ ఆదివాసుల గురించి ఈ బ్యూరో రికార్డు చేయనే లేదు. మధ్యప్రదేశ్‌లో వ్యభిచార ఉచ్చులో ఇరుక్కున్నవారు, జార?ండ్, ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల పేరుతో దారుణాలు ఎదుర్కొంటున్నవారు, అనేక రాష్ట్రాల్లో నిర్వాసితులైనవారు, బలవంతంగా తొలగింపునకు గురైనవారు, భూ హక్కుల కోసం పోరాడుతున్నవారు ఆదివాసీల్లో వేలాది మంది ఉన్నారు. ఆదివాసీల్లో 41 శాతం నిరక్షరాస్యులు కాగా, 41 శాతం దారిద్ర్య రేఖ దిగువన జీవిస్తున్నారని, అంటువ్యాధులు, పోషకార విలువలు లేకపోవడం వంటి రుగ్మతలకు అత్యధికంగా లోనవుతున్నది కూడా వారేనని సామాజిక శాస్త్రవేత్త శిరీష్ భండార్కర్ తెలిపారు.మన దేశంలో కేసులు విచారణ దశలో ఉన్నవారే 3.5 లక్షలకు మందికి పైగా ఉన్నారని న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇటీవల జైపూర్‌లో జరిగిన న్యాయసేవల అథారిటీ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. అయితే, వారిలో 73 శాతం మంది దళితులు, ఆదివాసీలు, ఇతర వెనుకబడిన వర్గాల వారేనని ఆయన చెప్పలేదు. ఈ లెక్కలను ఎన్‌సిఆర్‌బి ఎప్పుడో విడుదల చేసింది. అసలు మన క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ పూర్తిగా సామాన్యులకు వ్యతిరేకంగా ఉన్నదన్న విషయం దేశంలో వార్తాపత్రికలు చదివే వారందరికీ అర్థమవుతుంది. ఒక నేరానికి పాల్పడ్డ వ్యక్తికి ఏడేళ్లు శిక్షపడాల్సి ఉండగా, అతడు పదేళ్లకు పైగా జైలులో మగ్గడంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు ఆ అభాగ్యుడికి రూ. 7.5 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాల్సిందిగా ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. విడుదల తేదీ దాటిపోయినా జైలులోనే ఏళ్ల తరబడి బందీ చేయడం రాజ్యాంగంలోని 19(డి), 21 అధికరణలను ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అజయ్ రస్తోగి, సిటి రవికుమార్ స్పష్టం చేశారు.

న్యాయసేవల అథారిటీ సమావేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ కూడా ఇదే విషయం స్పష్టం చేశారు. క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, ఎడాపెడా నిర్విచక్షణగా అరెస్టులు జరుగుతున్నాయని, బెయిల్ పొందడం కష్టతరంగా మారిందని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యమంటే బలమైనవారికి ఎన్ని అవకాశాలుండాలో, బలహీనులకు కూడా అన్నే అవకాశాలుండడమే అన్న మహాత్మాగాంధీ సుభాషితాన్ని ఆయన ఉటంకించారు. విచారణ దశలోనే పెద్ద ఎత్తున ఖైదీలు జైళ్లలో మగ్గేందుకు కేవలం న్యాయవ్యవస్థ కారణం కాదని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. క్రిమినల్ జస్టిస్ నిర్వహణ సామర్థ్యం పెరగాలని, పోలీసులకు సరైన శిక్షణ ఇవ్వాలని, జైలు వ్యవస్థను ఆధునికీకరించాలని ఆయన సూచించారు. న్యాయమూర్తుల సంఖ్యను పెంచనప్పుడు, మౌలిక సదుపాయాలను ఏర్పర్చలేనప్పుడు కేసులు పెండింగ్‌లో పడితే ఎవరిది తప్పు? అని ఆయన ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంటే మెజారిటీయే తమ అభిప్రాయాన్ని రుద్దడం కాదని, ప్రజల స్వరాన్ని ప్రతిబింబించడమని ఆయన చెప్పారు. దురదృష్టవశాత్తు సరైన చర్చలు లేకుడా చట్టాలు జరుగుతున్నాయని ఛీఫ్ జస్టిస్ రమణ అన్నారు. ఇంతకూ న్యాయమూర్తుల వ్యాఖ్యలు ఏనాడైనా దేశంలో ఆ అవసరమైన మార్పులు తీసుకువచ్చాయా?క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లలో కేసులు పెండింగ్‌లో పడడం, వనరులు లేకపోవడం, అధికార వ్యవస్థలు సరిగా పనిచేయకపోవడం మాత్రమే కాదు, శిక్ష విధించే తీరుతెన్నులు కూడా అని అబ్జర్వర్ రీసర్చ్ ఫౌండేషన్ తన తాజా నివేదికలో తెలిపింది. హింసతో నిమిత్తంలేని నేరాలకు కూడా సుదీర్ఘకాలం శిక్షలు పడుతున్నాయని తెలిపింది. చిన్నచిన్న నేరాలకు కూడా మూడు నెలల నుంచి రెండేళ్ల వరకు శిక్షలు పడుతున్నాయని పేర్కొంది. అసలు శిక్షాకాలానికి ఒక హేతుబద్ధత ఉండదని అభిప్రాయపడింది. నేరం- శిక్ష వ్యవహారాలపై సమగ్ర సమీక్ష జరగాల్సి ఉంది.భారతదేశంలో జైలు శిక్ష విధించే నిబంధనలను ఎత్తివేయాలని చాలా రోజులుగా వ్యాపార సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. ఒక వైపు వ్యాపారాన్ని సులభతరం చేయాలని అంటూ మరో వైపు జైలు శిక్ష విధించే నిబంధనలు ఉండటమేమిటని ప్రశ్నిస్తున్నారు. అసలు భారత దేశ వ్యాపార చట్టాల్లోనే 26,134 జైలు క్లాజులు ఉండడం గమనార్హం. ప్రతి దానికీ జైలును ఒక నియంత్రించే పరికరంగా ఉపయోగిస్తున్నారు. వ్యాపారాన్ని నిర్వహించే విషయంలో దేశంలో 1536 చట్టాలు ఉండగా, వాటిలో కేంద్ర స్థాయిలో 678 చట్టాలను అమలు చేస్తారు. ఇవి కాక అడుగడుక్కూ నిబంధనలు మారుస్తారు, అనేక నిబంధనలను ఉల్లంఘిస్తే చాలా సందర్భాల్లో జైలుకు వెళ్లాల్సి వస్తుంది. కార్మిక చట్టాల్లో కూడా జైలు శిక్ష విధించే క్లాజులు అనేకమున్నాయి. వ్యాపార చట్టాల్లో జైలు శిక్షపడే అత్యదిక క్లాజులు ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ మొదటి స్థానంలో ఉన్నది. అయితే ఎంతమంది వ్యాపారస్తులకు ఇవాళ దేశంలో శిక్షలు విధిస్తున్నారు?నిజానికి మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యాపారస్తులకు శిక్షపడే వాతావరణాన్ని క్రమంగా సడలిస్తూ వస్తోంది. కంపెనీల చట్టంలో అనేక మార్పులు చేసింది. కార్పొరేట్లు తమ సామాజిక బాధ్యత కోసం నిధులు ఖర్చు పెట్టకపోతే జైలు శిక్ష విధించాలని 2019లో ఒక సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. కార్పొరేట్ ప్రపంచం గగ్గోలు పెట్టడంతో రెండువారాల్లో ఈ జైలు శిక్ష నిబంధనను తొలగించారు. పెనాల్టీ విధించి ఆ నిధులను ప్రభుత్వం సూచించిన నిధికి మళ్లిస్తారు కాని శిక్ష ఉండదు. క్రమ క్రమంగా వ్యాపారస్తులకు జైలు శిక్ష విధించడాన్ని మారుస్తూ చట్టాలను సవరించే క్రమం ప్రారంభమైంది. దేశంలో ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు ప్రధాన లేబర్ కోడ్‌లుగా మారుస్తున్నారు. వీటి ప్రకారం కూడా శిక్ష విధించే నిబంధనలు సగానికి సగం తగ్గిపోయే అవకాశాలున్నాయి.వ్యాపారస్తులంటే తమకు శిక్ష పడకుండా ఉండేందుకు రకరకాల సాధనాలు ఉపయోగిస్తారు. బ్యాంకులకు వేల కోట్లు ఎగ్గొట్టినా అవసరమైతే విదేశాలకు వెళ్లేందుకు సిద్ధపడతారు. ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు, బెయిల్ డబ్బు చెల్లించుకోలేని నిర్భాగ్యులు పోలీసుల ఉచ్చునుండి ఎలా తప్పించుకోగలుగుతారు? ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గకుండా తమను తాము ఎలా కాపాడుకోగలుగుతారు? ఛత్తీస్‌ఘడ్‌లో యుఏపిఏ క్రింద జైలులో మగ్గిన 121 మంది ఆదివాసీలు నిర్దోషులని అయిదేళ్ల తర్వాత ఒక ప్రత్యేక కోర్టు రెండు రోజుల క్రితం విడుదల చేయడం గమనార్హం. వారు కోల్పోయిన ఐదేళ్ల జీవితానికి ఎవరు బాధ్యులు? స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లకు ఒక ఆదివాసీ మహిళను రాష్ట్రపతి చేయడం ఒక మంచి పరిణామమే.

# మోదీ జవాబివ్వలేని ప్రశ్నలు!

వాల్మీకి రామాయణం సుందర కాండలో సీతమ్మవారిని దర్శనం చేసుకున్న హనుమంతుడు, ఆమెను రావణుడు లంకలోకి తెచ్చి దాచిన విషయం గోప్యంగా వుంచాడని, తానిప్పుడు బహిర్గతం చేస్తున్నానని, అది రావణ వినాశనానికి నాంది అని అంటాడు. అలాగే రావణుడి కొలువులో హనుమ ఆయన్ను ఉద్దేశించి మాట్లాడుతూ అంతవరకూ ఆయన చేసిన పుణ్యాన్ని అనుభవించాడని, ఇక ముమ్ముందు పాపం అనుభవించాల్సి వుందని హెచ్చరించాడు. ఇందులో ఒక సందేశం వుంది. ఒక ప్రభుత్వం కానీ, ప్రభుత్వాధినేత కానీ, ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తీసుకునే నిర్ణయం ఎల్లకాలం గోప్యంగా వుంచడం సాధ్యం కాదు. అలాగే, ఎవరూ సుదీర్ఘకాలం తాను అది చేశా ఇది చేశా అని చెప్పుకుని అధికారంలో వుండలేరు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాని మోదీపైన చేసిన వ్యాఖ్యలు గమనిస్తే, తప్పటడుగు వేస్తున్న ప్రభుత్వాధినేతల బండారాన్ని ఎవరో ఒకరు, ఎప్పుడో ఒకప్పుడు బయటపెట్టే సమయం రాకపోదనేది స్పష్టంగా అర్థమవుతున్నది.జూలై 10న హైదరాబాద్ ప్రగతిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసీఆర్ కేంద్ర ప్రభుత్వ గణాంకాలతోనే కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని సోదాహరణంగా విమర్శించారు. భారతదేశ దేశ చరిత్రలో అత్యంత అసమర్థ ప్రధాన మంత్రి మోదీ అనీ, ఆయన ఎనిమిదేళ్ల పాలనలో దేశమంతా అవినీతేననీ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడమే మోదీకి తెలిసిన రాజధర్మం అనీ, మోదీ హయాంలో క్యాపిటల్ డ్రెయిన్‌కు భారతదేశం ముందు వరుసలో నిలిచిందనీ, న్యాయమూర్తులను పాత్రికేయులను బెదిరిస్తున్న అహంకారపూరిత ప్రభుత్వం ఇదేననీ, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని మోదీ అమలుపరుస్తున్నాడనీ, కొందరు ఎంపిక చేసిన వ్యాపారులకు మోదీ సేల్స్‌మ్యాన్ లాగా వ్యవహరిస్తున్నారనీ... ఇలా మరెన్నో నగ్న సత్యాలను భారతదేశ ప్రజల ముందూ, యావత్ ప్రపంచం ముందూ నిర్భయంగా బహిర్గతం చేశారు కేసీఆర్. ఇలాంటి ప్రభుత్వం ఇక ఎక్కువ కాలం అధికారంలో ఉండడానికి తగదని స్పష్టం చేశారు. దాని మనుగడ ప్రశ్నార్థకం అని చెప్పకనే చెప్పారు.కేసీఆర్ మీడియా సమావేశంలో చేసిన ప్రసంగం విన్నవారికి, మర్నాడు వార్తాపత్రికలలో చదివినవారికి అర్థమయ్యే విషయాలు చాలా ఉన్నాయి. అందులో ప్రధానమైనవి: బీజేపీకి పాలన చేతకాదు. ఎనిమిదేండ్ల పాలనలో మోదీ సర్కారు ఏ వర్గానికీ మంచి చేయలేకపోయింది. జాతీయంగా,



అంతర్జాతీయంగా బీజేపీ ప్రజ్వలింప చేస్తున్న సంకుచిత విష ప్రచారానికి తప్పకుండా విరుగుడు కావాలి. లేకుంటే దేశం పెద్ద ప్రమాదంలో పడుతుంది. ఎనిమిదేళ్ల మోదీ పాలనలో వ్యవసాయరంగంలో కాని, విద్యుత్తు రంగంలో కాని, సాగునీటి రంగంలో కాని, ఒక్క మంచి పని జరగలేదు. దేశానికి కరెంటు ఇవ్వడం, సాగునీళ్లు ఇవ్వడం, కనీసం మంచినీళ్లైనా ఇవ్వడం చేతకాని ప్రభుత్వం ఇది. దేశ రాజధాని ఢిల్లీలోనే మంచినీళ్లు లేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిలో కనీసం 20శాతం కూడా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరగడం లేదు. నిత్యావసరాల ధరలు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పెరుగుతున్నాయి. దేశంలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం గరిష్ఠస్థాయికి పెరిగిపోయింది. విదేశీ మారకద్రవ్యం నిల్వలు హారతికర్పూరంలా కరిగిపోతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల, ధరల పెరుగుదల ఆగడం లేదు. రూపాయి దారుణంగా పతనమైంది.ఇంత జరుగుతున్నప్పటికీ ఇప్పటికిప్పుడు బీజేపీని పడగొట్టే ఆలోచన కేసీఆర్‌కు లేదు. వాళ్ల అహంకారం ఇంకా పెరగాలని, తప్పులు ఇంకా చెయ్యాలని, గ్యారంటీగా చేస్తారని, ఆ రోజు కోసం ఎదురుచూస్తామని అన్నారు కేసీఆర్. దానికొరకు అవసరమైతే జాతీయ పార్టీగా టీఆర్ఎస్ రూపాంతరం చెందుతుందని కేసీఆర్ సూచన ప్రాయంగా చెప్పారు. మహారాష్ట్రలో మాదిరి ఏక్‌నాథ్‌షిండే ప్రయోగం తమిళనాడులో కానీ, తెలంగాణలో కాని అప్రజాస్వామికంగా, నిరంకుశంగా చేస్తే ప్రజలు గట్టిగా సమాధానం ఇస్తారని హెచ్చరించారు. 75 ఏండ్లుగా దేశంలో కాంగ్రెస్ మీద బీజేపీ, బీజేపీ మీద కాంగ్రెస్ బ్లేమ్ గేమ్ ఆడుతున్నాయి. 75 ఏండ్ల రొటీన్ రాజకీయాల నుంచి దేశం బయటపడాలి. అప్పుడు ప్రబలమైన మార్పులు వస్తాయి. ప్రజలకు మేలుకూర్చే అన్ని రంగాల్లో దేశానికి స్వావలంబన శక్తిని తీసుకొచ్చే విధంగా, సింగపూర్, చైనా దేశాల్లోలాంటి నాయకత్వం దేశానికి కావాలి. భారత దేశంలో ఉన్నంత యువశక్తి ప్రపంచంలో మరే దేశంలో లేదు. అద్భుతమైన ప్రగతిబాటలో పయనింపచేయాల్సిన యువతలో మతపిచ్చిని లేపుతున్నది బీజేపీ ప్రభుత్వం. దేశప్రగతిపై గంభీరమైన దృక్పథం గానీ, అవగాహన గానీ, సరైన వ్యూహం గానీ బీజేపీ దగ్గర లేవని ఈ ఎనిమిదేళ్లల్లోనూ ఋజువు చేసుకున్నారు. సంకల్పం, గొప్ప నాయకత్వం ఉంటే, గుణాత్మక మార్పు అంటే ఏమిటో భారత ప్రజానీకానికి వివరించి, వారిని అభివృద్ధి బాటలో పయనింపజేయవచ్చు. ఆ దిశగా అవసరమైతే టీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారుతుంది. ఈ దేశానికి కొత్త అభివృద్ధి ఎజెండా కావాలి. దేశ రాజకీయాల నుంచి బీజేపీని తన్ని తరిమేయాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది.ప్రజల కోసం, దేశ భవిష్యత్తు కోసం కచ్చితంగా కేసీఆర్ ఒక పాలసీ ప్రకారం బీజేపీని ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నారు. ఒక్క విషయంలో నరేంద్రమోదీకి, బీజేపీకి థ్యాంక్స్ చెప్తున్నానంటూ డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పక రావాలన్నారు కేసీఆర్. తెలంగాణ ప్రభుత్వం స్పీడ్ ఎక్కువ ఉన్నదని, కేంద్ర ప్రభుత్వం స్పీడ్ తక్కువ ఉన్నదని, కాబట్టి కచ్చితంగా డబుల్ ఇంజిన్ సర్కార్ కావాలని, కేంద్రంలో ఇప్పుడున్న సర్కారు పోయి తెలంగాణ లాంటి సర్కారు రావాలని మోదీ మాట మోదీకే అప్పచెప్పారు కేసీఆర్.ప్రజాస్వామ్యంలో నేతలను గెలిపించేది, ఓడించేది ప్రజలే. ఎవరైనా 'ఓడిస్తా' అంటూ మాట్లాడారంటే అది వారి అహంకారానికి, అవివేకానికి నిదర్శనం. బీజేపీ వాళ్లకు దమ్ముంటే డేట్ ఫిక్స్ చేయుమని, తాను అసెంబ్లీ రద్దు చేస్తానని, చిల్లర రాజకీయాలు మాట్లాడకూడదని, ఇది పద్ధతి కాదని, ఇకనైనా మార్చుకోవాలని హితవు పలికారు కేసీఆర్.దేశంలో బ్యాంకు మోసాలన్నీ ప్రధాని నరేంద్రమోదీకి తెలిసే జరుగుతున్నాయని సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేసి, ఆ వివరాలన్నీ త్వరలో దేశం ముందుపెడతానని హెచ్చరించారు. బ్యాంకు లూటీల్లో మోదీ వాటా ఎంతని నేరుగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిదేండ్లలో ఒక్క బ్యాంకు దొంగను కూడా ఎందుకు వెనక్కి తీసుకురాలేక పోయిందని నిలదీశారు. ఈడీలు, సీబీఐలు, ఇతర కేంద్ర సంస్థలు బ్యాంకు దొంగలను ఎందుకు పట్టుకోవడం లేదని, రైతులకు సబ్సిడీ ఇయ్యొద్దు, కరెంటు సబ్సిడీ ఇయ్యొద్దు, మీటర్లు పెట్టాలె... అనే ప్రభుత్వం కొందరికి లక్షల కోట్లు దోచిపెట్టాల్నా అని ప్రశ్నించారు కేసీఆర్.తెలంగాణలో రైతులు పండించిన ధాన్యం కేంద్రం కొనని విషయాన్ని ప్రస్తావించిన కేసీఆర్, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ మీద మోదీ ప్రభుత్వానికి అవగాహన లేనే లేదన్న విషయాన్ని బహిర్గతం చేశారు. లక్షల కోట్ల పెట్టుబడులు విదేశాలకు తరలిపోతున్నాయని, ఫలితంగా దేశంలో విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయని, మోదీ విదేశాలు తిరిగి, గుప్పెడుమంది పెట్టుబడిదారులకు సేల్స్‌మ్యాన్‌గా పని చేసి, వారికి బిజినెస్ ఇప్పించారని, మేకిన్ ఇండియా అట్టర్ ప్లాప్ అని.... ఇలా కేసీఆర్ విమర్శల్లో ఎన్నో కోణాలున్నాయి.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని మేల్కొల్పుతామని, బీజేపీని గద్దె దించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని కేసీఆర్ అత్యంత విశ్వాసంతో, ధైర్యంగా చెప్పడాన్ని విశ్లేషిస్తే, కేంద్రంలో మార్పు తథ్యమనే నమ్మకం ప్రజల్లో బలీయంగా కలుగుతున్నది.ప్రధాని మోదీ గురించి సీఎం కేసీఆర్ నిర్భయంగా వాస్తవాలు చెప్పారని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ప్రశంసించారు. మోదీపై చేసిన విమర్శలను స్వాగతిస్తూ ఆయన ట్వీట్ చేశారు. మీడియా సమావేశంలో ప్రధానిపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో అంతర్జాతీయ వార్తాసంస్థ 'బ్రట్' రూపొందించిన వీడియోను ప్రశాంత్‌భూషణ్ షేర్ చేశారు. కేసీఆర్ మీడియా సమావేశంలో ప్రస్తావించిన విషయాలమీద దేశవ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులు ఆసక్తి కనపరుస్తున్నారు.

# అరుదయిన స్వరం అపురూప గానం

'హొజో షాయర్ థా చుప్ సా రహతాథా... బైటే బైటే సీ బాతే కహతాతా', 'ఆంఖే కానో పే రఖ్ కే సున్‌థాథా... గూంగే ఖామో షి యోన్ కే అవాజ్ సున్‌థాథా..' లాంటి గుల్జార్ గీతాలను 1980లో ఆలపించిన భూపేందర్ సింగ్ స్వరం శ్రోతలను మరో లోకంలోకి తీసుకెళ్ళింది. ఆ గంభీర స్వరానికి తోడు ఎలెక్ట్రిక్ గిటార్, డ్రమ్స్ లాంటి ఆధునిక సంగీత పరికరాలు ఆ పాటలకు గొప్ప ఉద్విగ్నతను సంతరింపచేసాయి. సాహితీ సంగీతాల మేళవింపయిన ఆ ఆల్బం నేటికీ శ్రోతల గుండెల్లో పదిలంగానే వుంది. కేవలం ఆ ఆల్బమే కాదు ఇటు సినీ సంగీత ప్రపంచం లోనూ మరోవైపు గజల్ లోకంలోనూ సుస్థిర మయిన స్థానాన్ని పొందిన భూపేందర్ సింగ్ సోమవారం (18 జూలై) ముంబైలో తనువు చాలించారు. సినీ సంగీత ప్రపంచం ఓ అరుదయిన స్వరాన్నీ, ప్రయోగశీలినీ కోల్పోయింది. రఫీ, కిషోర్ కుమార్, మన్నాడే, ముఖేష్ లాంటి లెజెండ్రీ గాయకుల మధ్య తన అరుదయిన స్వరం, అపురూపమయిన దుఃఖగాంభీర్యాన్ని పలికించిన భూపేందర్ సింగ్ తన ముద్రను మిగిల్చిపోయాడు.అమృత్‌సర్‌లో 1940లో జన్మించిన ఆయన పాడిన పాటలు ఒకటా రెండా 'మౌసం' సినిమాలో 'దిల్ డూండ్ తా హై..', 'కినారా'లో 'నాం ఘుం జా యే గా చహేరా యే బాదల్ జా యే గా.. మేరి అవాజ్ హీ పహచాన్ హై..' లాంటివి శిఖరాగ్రాన నిలిచాయి. అట్లా శాశ్వత కీర్తిని సంపాదించుకున్న అనేక పాటలు పాడిన భూపేందర్ సింగ్ తన వృత్తి జీవితాన్ని మొదట ఆల్‌ఇండియా రేడియోలో ఆరంభించాడు. చిన్నప్పటి నుండే సంగీతకారుడయిన తన తండ్రి వద్ద సంగీతాన్ని అభ్యసించాడు. గిటార్ వాయించడం అప్పుడే నేర్చుకున్నాడు. తర్వాత గిటార్ వాయిద్యం భూపేందర్ సింగ్ సంగీత యాత్రలో ఆయనతోనే వుండిపోయింది. మొదటి నుండీ గజల్స్ పైన మక్కువ వున్న భూపేందర్ సింగ్ చిన్నప్పుడే వార్తా పత్రికల్లో వచ్చే రచనలకు సంగీత బాణీలు కట్టి తన మిత్రులకు వినిపించేవాడు. తర్వాత ఢిల్లీ ఆల్ ఇండియా రేడియోలో సంగీతకారుడిగా చేరిపోయాడు. అప్పుడే రేడియోలో బహదూర్ షా జఫర్ ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. దాని కోసం భూపేందర్ సింగ్ 'లగ్ తా నహీ జీ మేరా..' గజల్ని రికార్డ్ చేసాడు. అది కాస్తా సూపర్ హిట్ అయింది. ఆ గజల్‌ను విన్న ప్రముఖ హిందీ సినిమా సంగీత దర్శకుడు మదన్ మోహన్ భూపేందర్ సింగ్‌కు తన సినిమా హాకీఖత్‌లో పాడే అవకాశం ఇచ్చాడు. ఆ పాటను రఫీ, తలత్ మహమూద్, మన్నాడేలతో కలిసి పాడాడు. తర్వాత రెండేళ్లకు ఖయ్యాం నిర్దేశకత్వంలో ఆఖరీ ఖత్ సినిమాలో భూపేందర్ సింగ్ 'రూత్ జవా.. జవా రాత్ మహోరుబా..' పాటతో సోలోగీతం పాడి తనను తాను నిరూపించుకున్నాడు.తర్వాత భూపేందర్ సింగ్ ఎస్డీ బర్మన్ సంగీతంలో 'జెవెల్ తీఫ్' సినిమాలో లతామంగేష్కర్‌తో కలిసి పాడిన యుగళగీతం 'హొటో పే ఐసీ బాత్ చెలి ఆయీ..' పాట గొప్ప హిట్. ఇక 'మౌసం' సినిమాకోసం గుల్జార్ రాసిన 'దిల్ డూండ్ తా హై..', నేటికీ ఉద్విగ్నభరితమయిన విరహగీతమే. ఆ పాటలో భూపేందర్ మౌర్న్ ఫుల్ వాయిస్ అనితర సాధ్యమయింది. ఇక బాషర్ నవాజ్ రాసిన 'కరోగే యాద్‌తో..' పాట బాజార్ సినిమాలో హృద్యంగా సాగుతుంది. ఖయ్యాం సంగీతం అందించిన ఈ సినిమాకు సాగర్ సర్హదీ దర్శకత్వం వహించారు. అంతేకాదు 'పరిచయ్' సినిమాలో 'బీతే నా బితాయే రహేనా..' పాటకు లతామంగేష్కర్‌కు జాతీయ అవార్డు వచ్చింది. ఆ పాటను లతాతో కలిసి భూపేంద్ర సింగ్ పాడాడు. దానికి ఆర్డీ బర్మన్ సంగీతం, గుల్జార్ గీత రచన చేసారు. వాళ్లకు అవార్డు రాలేదు కానీ ఆ పాట చిరస్థాయిగా మిగిలిపోయింది.అట్లా తన 50 ఏండ్ల సంగీత జీవితంలో భూపేంద్ర మరెన్నో గొప్ప పాటలు గజల్స్ పాడాడు. అంతే కాదు ఆయనకున్న గిటార్ వాయించే ప్రతిభతో అనేక హిట్ పాటలకు తానే గిటార్ వాయించాడు. వాటిల్లో 'దం మారో దం' (హరే రామ హరే కృష్ణ), చురాలియా హై తుమ్ నే దిల్కో (యాదోంకి బారాత్), మహబూబా మహబూబా (షోలే) లాంటివాటిని ప్రముఖంగా చెప్పుకోవచ్చు.సినిమాల్లో పేరు ప్రఖ్యాతులు సాధించినప్పటికీ భూపేందర్ సింగ్ తనకు ఇష్టమయిన గజల్స్ పాడడం మానలేదు. తన భార్య ప్రముఖ గాయని అయిన మితాలి సింగ్‌తో కలిసి అనేక లాంగ్ ప్లే ఆల్బమ్స్ విడుదల చేసాడు. వాటిల్లో ముఖ్యమయినవి చెప్పాలంటే ఆర్జీ, చాందినీ రాత్ లాంటి అనేకం వున్నాయి.భూపేందర్ సింగ్ అనేక మంది సంగీత కారులతో కలిసి పని చేసినప్పటికీ ఆర్డీ బర్మన్‌తో పాడిన పాటలు విశేష ప్రాచుర్యం పొందాయి. గుల్జార్ గీతాలకు ఆయన స్వరం ఎంతగానో అబ్బింది.ఇట్లా అటు హిందీ సినీ ప్రపంచంలోనూ ఇటు గజల్ లోకంలోనూ చిరస్థాయిలో నిలబడి పోయే గీతాల్ని పాడిన భూపేందర్ సింగ్ మరణం గొప్ప లోటు. తేరి అవాజ్ హీ పహచాన్ హై.

## జిఎస్టి పెంచిన కేంద్రం..నిరసనగా టిఆర్ఎస్ ధర్నా



కొడిమ్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచిన విషయం తెలిసిందే నేడు మరోసారి జీఎస్టీ పెంచి పాలు పెరుగు బ్రెడ్డు పాల పదార్థాలపై జిఎస్టి 5% శాతం పెంచి సామాన్యుల మరోసారి నడ్డి విడిచినటువంటి కేంద్ర ప్రభుత్వం వైఖరిని మార్చు కొని జిఎస్టి తగ్గించాలని డిమాండ్ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు తెరాస పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మల్లారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అంకం రాజేశం జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ అంజన్ కుమార్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోలపురం రమేష్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొత్తూరు స్వామి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేరెళ్ల మహేష్ యూత్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి మీడియా సెల్ అధ్యక్షుడు రాజకుమార్ నాయకులు గంగుల మల్లేష్ యాదవ్ లింగంపల్లి నరేందర్ దుబ్బాక చందు పర్లపెల్లి ప్రభుదాస్ చిర్ర సుధాకర్ సమరిశెట్టి సురేష్ పార్లపల్లి కనకయ్య డైరెక్టర్ లక్ష్మణ్ అబ్బాస్ భాస్కర్ దుబ్బాక నారాయణ బొడ్డు డేవిడ్ సలమన్ నేరెళ్ల అశోక్ దాసర అశోక్ సుంకే నరేష్ ఆనుమండ్ల అజయ్ రెడ్డి కాయిత రాజు శేఖర్ ఎలా గుర్తు నరేష్ వెంకటేష్ జితేందర్ జలంధర్ కట్ల స్వామి లింగంపల్లి మహేష్ మల్యాల చరణ్ పార్లపల్లి శ్రావణ్ జలంధర్ యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువు వాడకం ఉపయోగం పై రైతులకు అవగాహన సదస్సు

**వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి**



బోనకల్, జులై 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని కలకోట గ్రామంలో భాస్వరం ఎరువును(పి ఎస్ బి) కరిగించే జీవన ఎరువుల వాడకం, పొందే ప్రయోజనాలను వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి రైతులకు క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ప్రకారం భాస్వరం నిల్వలు ఎక్కువగా వున్నా అవి భూమికి అందుబాటులో లేకపోవడం వలన భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు వాడటం ద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చునని వివరించారు. పంట ఎదుగుదలలో భాస్వరం వంటి స్థూల పోషకం కీలకమైనదని,భాస్వర పోషకం వేర్ల అభివృద్ధి కి వివిధ జీవ క్రియలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. అదేవిధంగా ఎంజైమ్ లను,సేంద్రియ ఆమ్లాలను ఉత్పత్తి చేసి పంట ఎదుగుదలకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఎకరాకు 2 కేజీల పి యస్ బి ఎరువును, 200 కేజీల పశువుల ఎరువుతో కానీ లేక వానపాముల ఎరువు తో కలిపి ఆఖరి దుక్కిలో లేదా ఆఖరి దమ్ము లో సమానంగా వేదజల్లవలెనని, లేదా 100 మిల్లి లీటర్ నీటిలో,10 గ్రాముల బెల్లం కలిపి 200 గ్రాముల పి యస్ బి జీవన ఎరువు ఎకరాకు సరిపడా విత్తనం కు విత్తనశుద్ధి చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**



మధిర జులై 20 ప్రజా పాలన ప్రతినిధి మున్సి పాలిటీ పరిధిలో బుధవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది ప్రేమతో వ్యవహారిస్తూ మెరుగైన సేవలు అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పేర్కొన్నారు బుధవారం మధిర విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వార్డులను సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలను, వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలానే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల తో మాట్లాడి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలానే అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అలానే ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యం, శుభ్రత పనులు ముమ్మరంగా సాగించాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాస్తారోఖో, ధర్నా





ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :నిత్యవసర వస్తువులు పాలు మరియు పాల ఉత్పత్తులు ఉప్పు పప్పు కూరగాయలు మొదలైన వాటిపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా లో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్ , మాట్లాడుతూ ఇంటి అద్దెల పైన సైతం వదలకుండా డైరీ ఉత్పత్తులు స్మశాన వాటిక లపై 18 శాతం మరియు లెదర్ ఉత్పత్తులు సోలార్ పై 12 శాతం జిఎస్టి నిర్ధించడం పై ఎంపీపీ మండిపడ్డారు ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం తక్షణమే పెంచిన జీఎస్టీ రేట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అన్ని రాష్ట్రాలలో ఆమోదం తోనే జీఎస్టీ పెంచామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పడం సిగ్గుచేటని అన్నారు, జీఎస్టీ రేట్లను తగ్గించని ఎడల కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షులు బుగ్గ రాములు, రైతుబంధు అధ్యక్షులు ముద్దు అంజి రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు వేణుగోపాల్, భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు వి మైసయ్య,టిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు జెర్కొని రాజు,కోపరేట్ బ్యాంకు చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు బూడిద రామారెడ్డి, డాక్టర్ మంద సురేష్, కౌన్సిలర్లు, బర్ల జగదీష్ యాదవ్, యారాజగన్, జేర్కొని బాలరాజు,వై.రవీందర్, సర్పంచులు, యాదగిరి, గీతరాంరెడ్డి, అండాలుగిరి, మల్లీశ్వరిజంగయ్య, బల్వంత్ రెడ్డి, కత్తుల కుమార్, శివరామ జ్యోతి రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, దేరంగుల నరసింహ, బుట్టి రాములు, కల్ల గణేష్, మైనారిటీ అధ్యక్షులు రియాజుద్దీన్, ఇబ్రహీం పట్నం మండలం టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోరిగే రమేష్, ఎల్లేష్, బాలు గౌడ్ శ్రీనివాస్, ఆంజనేయులు, దానయ్య గౌడ్, యాదగిరి, జలంధర్ గౌడ్, నరసింహ, సురేష్, గోవర్ధన్ రెడ్డి , మరియు టిఆర్ఎస్ నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిఎస్టి రేటు పెంపుపై నిరసన ధర్నా



మధిర రూరల్ జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ రేటు పెంపుకు నిరసనగా ధర్నా జీఎస్టీ రేట్ల పెంపు పై మధిర లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన ధర్నా. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వరుసగా పెంచుకుంటూ పోతున్న నిత్యావసర ధరలపై మరియు జీఎస్టీ రేట్ల పెంపు పై బుధవారం నాడు మధిర పట్టణంలోని వైరా రోడ్డు వై.ఎస్.ఆర్ సెంటర్ నందు టిఆర్ఎస్ పార్టీ మధిర పట్టణ మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. పాలు, పాల అనుబంధ ఉత్పత్తుల పైన కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ పన్నుపోటుకు వ్యతిరేకంగా మరియు గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ,పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి, నాయకులు ఎర్రగుంట రమేష్, ముత్తవరపు ప్యారీ, గద్దల నాని, జెవి రెడ్డి, ఆళ్ల నాగబాబు, గద్దల రాజా, హరి కిరణ్ కాంత్, పల్లపోతుల ప్రసాద్, ఖాదర్, వేల్పుల శివ, జగన్నాధ చారి, గుగులోతు కృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షుడు హనుమంతరావు, శంకరా చారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి:అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి. శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈరోజు వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టినటువంటి బందును విద్యార్థులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలో నేడు విద్యారంగ సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు పూర్తిస్థాయిలో అందించలేదని, ఇంటర్మీడియట్ కాలేజీల్లో కనీస వస్తువులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ,ప్రైమరీ హై స్కూల్ లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయలేదని ,ఇంతవరకు కనీసం పాఠశాలలో స్కావెంజర్స్ కూడా లేరని ,అదేవిధంగా ప్రైవేట్ ఫీజులు దోపిడీకి నియంత్రణ లేదని, ఐదేళ్లుగా స్కాలర్షిప్ లన్నీ పెండింగ్ లోనే ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బతికించాలని అన్నారు. మరెన్నో సమస్యలతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిద్రమత్తు వీడి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ ఫీజుల దోపిడీ కి అడ్డుకట్ట వేయాలని స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, తుర్కా యాంజల్ మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు పల్లపు శివకుమార్, ప్రవీణ్,భాను,రాకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యా సంస్థల బంద్ విజయవంతం



బోనకల్ జూలై 20 ప్రజా పాలన ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ , మండల అధ్యక్షుడు రాకేష్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఎక్కడ పటిష్టంగా అమలు చేసే పరిస్థితి లేదని,ప్రైవేటు విద్యా వ్యాపారం యదేచగా సాగుతున్న ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల ప్రైవేటు విద్యా దోపిడీకి గురవుతున్నదాని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం కోసం జాతీయ విద్యా విధానం 2020 ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ ఇప్పటికీ రాకపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని, కనీసం మౌలిక సదుపాయాలు కల్పించే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోవడం కెసిఆర్ ప్రభుత్వ ద్వందనీతికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని భర్తీ చేయకుండా కనీసం పాఠశాల పరిశుభ్రతను కాపాడే స్కావెంజర్స్ ని కూడా నియమించకుండా పాలన చేయడం కెసిఆర్ మూర?త్వ పాలనకు నిదర్శనం అన్నారు. మన ఊరు మనబడి పథకంలో అన్ని ప్రభుత్వ పాఠశాలను తక్షణమే చేర్చి, సరిపడా నిధులను విడుదల చేయాలని, కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్ర చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని 20వ తేదీన జరిగే బందులో విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందు, పాషా, కల్యాణ్, రాజేష్, అనిత, లక్ష్మీ, గీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు బంధు విజయవంతం



జన్నారం, జూలై 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అన్నీ పాఠశాలలో వామపక్ష సంఘాల అదర్యంలో నిర్వహించిన విద్యాసంస్థలు బందు విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ బుధవారం అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్య వ్యవస్థను పట్టించుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అయన సూచించారు, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజును నియత్రించాలని ప్రభుత్వ పాఠశాలలకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలని పేర్కొన్నారు, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, విద్యార్థి సంఘాలు ఒకటిగా వుండి విద్యార్థి సంస్థలు లోకాన్ని ఏకం చేసి భవిష్యత్తులో ఉద్యమాలకు సిద్ధమవుతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు రాకేష్ ,అస్లం, ఏజాస్, ఎ ఐ ఎస్ బి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుంద్రా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం..



ఖమ్మం, జూలై 20 (ప్రజా పాలన న్యూస్): జనశిక్షన్ సంస్థాన్ ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం అర్బన్ మరియు రూరల్ మండలాలలో కోటపాడు, కమంచికల్, ముస్తఫానగర్, గోపాలపురం గోళ్ళపాడు గ్రామాలలో స్వచత పక్వాడ కార్యక్రమాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై తడి పొడి చెత్తను వేరుచేయడం పైన ప్రజలందరకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎస్ఎస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ మాట్లాడుతూ యువత ఉద్యోగం, స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడాలనుకునే వారు ఎప్పుడికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరాక్చుకొని అంది వచ్చే అవకాశాలను వినియోగించుకొవాలని సూచించారు. మారుమూల గ్రామాలలో ఉన్న మహిళలు, యువతీ, యువకులు, అన్ని వర్గాల ప్రజలందరు ఈ శిక్షణ లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం శక్తితో ప్రతివారు ఎదగాలని శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలలో వృద్ధి సాధించి దేశపురోభివృద్ధికి దోహద పడాలని కోరారు. ఈ కార్యక్రమం లో జె యస్ యస్ లబ్ధిదారులు, స్టాఫ్,రిశోర్స్ పర్సన్స్ జాస్మిన్, సౌందర్య, భవాని, కవిత, రమేష్, రమాదేవి, యస్ కె. రజియా, గ్రామ ప్రెసిడెంట్, సెక్రటరీ పెద్దలు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార యాత్ర కు మద్దతుగా బైక్ ర్యాలీ



ఇబ్రహీంపట్నం, జూలై 20 ( ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని ఊర బైక్ యాత్ర నిర్వహించారు బీసీలకు 70 సీట్లు బీఎస్పీ తోనే సాధ్యం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ రోజులా రా ఏకం కండి అధికారాన్ని చేపట్టండి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతుంది భారత రాజ్యాంగం వచ్చి 72 సంవత్సరాలు అవుతున్నా బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ 340 నీ ఈ మనువాద పాలకులకు బీసీల రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయడం లేదని 340 ఆర్టికల్ ను బీసీలను తీసుకుని బి ఎస్ పి తో కలిసి వచ్చి పార్లమెంట్ అసెంబ్లీ సీట్లు గెలిచి రాజ్యాధికారాన్ని చేపట్టాలని మనకు కావాల్సిన విద్య వైద్యం ఉపాధి కావాలి భారతదేశంలో సదా భాగమైన బీసీలను రాజ్యాధికారం చేపట్టాలి ఈ దేశంలో ఎవరి జనాభా ఎంత వారి వాటా ఎంత అంటున్న పార్టీ బహుజన సమాజ్ పార్టీ మాత్రమే రైతులకు గిట్టుబాటు ధర విద్యార్థులకు ఉన్నత విద్య ప్రజలకు మెరుగైన వైద్యం యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించే పార్టీ బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని కోరారు ఈ కార్యక్రమంలో సమ్మెట అనిల్, గుజ్జరి ప్రకాష్, బొబ్బిలి గోపి, బొబ్బిలి కిషోర్, బొబ్బిలి రవి, మరియు అన్ని గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తాసిల్దార్‌కి వినతిపత్రం




ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :రామోజీ ఫిలింసిటీలో ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి స్థలం కేటాయించాలి, దండుమైలారం హాఫీజ్ పుర రైతులకు పట్టాదారు పాసు బుక్ లు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగాల్ల భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇబ్రహీం పట్నం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం హామీలు తప్ప అమలు చేయడం లేదని తెలిపారు. ఏండ్లు గడుస్తా ఉన్న కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారు. 7 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూంల హామి అమలు కావడంలేదు. 2007లో రామోజీ ఫిలిం సిటీ లో 189 సర్వే నెంబర్ లో 700 మందికి ఇంటి సర్టిఫికెట్లు ఇచ్చారు. దండుమైలారంలో 149 సర్వే నెంబర్లో 70 మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలం కేటాయించాలి. దండుమైలారం ఆఫీస్ పూరలో సాగుచేసుకుంటున్న రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలి తులేకలాన్ గ్రామంలో 235లో సాగు చేసుకుంటున్న దళితులకు ధరణిలో ఎక్కించాలని తెలిపారు. కప్పపాడు గ్రామంలో 100 ఎకరాల బినామీ భూమిని వ్యవసాయ కూలీలు సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టులను ఆశ్రయించడంతో 50బి ని రద్దు చేయడం జరిగింది ఈ భూమిని భూస్వామినుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పోల్కపల్లి గ్రామంలో పోరాడి సాధించుకున్న భూమి టిఆర్ఎస్ నాయకుని ఆధీనంలో ఉన్న 3ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచాలి. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు 7 వారాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు వర్తింపజేయాలి. డ్వాక్రా పొదుపు సంఘాలకు పావలా వడ్డీ రుణాలు వెంటనే విడుదల చేయాలి. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి. పెరిగిన వంట గ్యాస్, డీజిల్, పెట్రోలు, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు సామేల్, మండల కార్యదర్శి జంగయ్య, మండల నాయకులు వెంకటేష్, గణేష్, బుగ్గరాములు, జగన్, లింగస్వామి, నర్సింహా, యాదగిరి, మల్లేష్, జంగయ్య, రమేష్, దానం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నాయకుల ప్రత్యేక పూజలు తో ఆహ్వాన పత్రిక పంపిణీ




పాలేరు జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఉదయం ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నేలకొండపల్లి ప్రధమ పౌరుడు అయినటువంటి నేలకొండపల్లి సర్పంచ్. రాయపూడి నవీన్ దంపతులకు మొదటి శుభలేఖ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మద్దినేని స్వర్ణ కుమారి, నెల్లూరి భద్రయ్య, కొర్లకుంట నాగేశ్వరరావు, గంజికుంట్ల వెంకన్న, గండికోట సుబ్రహ్మణ్యం, కాసాని నాగేశ్వరరావు, మానుకొండ దుర్గారావు,మైసా శంకర్, వాక దాని శ్రీనాథ్, జాన్ రెడ్డి , ఇస్లావత్ బాలాజీ, రాయపూడి శ్రీనివాసరావు, కడియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు

### వికారాబాద్ జిల్లా ఉత్తమ సూపర్ వైజర్ గా ఎస్ పుష్పలత



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి జూలై 20: జిల్లా ఉత్తమ సూపర్ వైజర్ గా పెద్దముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎస్. పుష్పలత గారు ఎంపికయ్యారు.తేదీ 19-07- 2022 నాడు జిల్లా ఇన్చార్జ్ డి ఎం హెచ్ ఓ ధరణి కుమార్ వికారాబాద్ చేతుల మీదుగా ప్రశ్నాంశ పత్రాన్ని అందుకున్నారు. ఇందులో అందరూ పిఒలు ఇతర వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.ఇంతకు ముందు 2004లో గోల్డ్ మెడల్ ఇచ్చారు. ఇలాంటి అవార్డు వైద్య సేవకే గర్వకారణం.

# వేతనాలు కోసం మిషన్ భగీరథ కార్మికులు ఎదురుచూపులు



మధిర జులై 20 ప్రజా పాలన ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో బుధవారం నుండి మిషన్ భగీరథ కార్మికులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 849 గ్రామాలకు త్రాగునీరు సరఫరా నిలిచిపోయింది. మిషన్ భగీరథ పథకంలో ఖమ్మం జిల్లాలో 550 మంది కార్మికులు పనిచేస్తున్నారు. మిషన్ భగీరథ కార్మికులు రేయనక, పగలనక, అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా జోరువానలో సైతం పనిచేసి జిల్లాలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా నిరంతరం పని చేస్తున్నారు. మిషన్ భగీరథ స్కీములను 2018 సెప్టెంబర్ నుండి ఎల్ అండ్ టి మరియు ఎన్సిసి కంపెనీలు మెయింటెన్ చేస్తూ మిషన్ భగీరథ పథకం కింద పనిచేసే కార్మికులకు వేతనాలు అందిస్తున్నాయి. ఎన్సిసి కంపెనీ నెల నెల జీతాలు ఇస్తున్నా ఎల్ అండ్ టి కంపెనీ మాత్రం గత మూడు నెలలుగా మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుంది. దీనివల్ల మిషన్ భగీరథ కార్మికుల కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారు. కార్మికులు ప్రతిరోజు గ్రామాలకు వెళ్లేందుకు 100 నుండి 150 రూపాయల వరకు ఖర్చు అవుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు రాకపోవడం వల్ల కార్మికులు విధులు నిర్వహించేందుకు గ్రామాలకు వెళ్లేందుకు డబ్బులు లేకపోవడంతో అప్పులు చేసి విధులకు హాజరవుతున్నారు. గతంలో టిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఎల్ అండ్ టి, ఎన్సీసీ కంపెనీ ప్రతినిధులతో ఖమ్మంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చల్లో మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు నెలనెలా వేతనాలు ఇచ్చే విధంగా కార్మికుల జీతాల నుండి కట్ చేసిన బోనస్సు ఇచ్చే విధంగా ఒప్పందం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఈ ఒప్పందాలు అమలు కాలేదని కార్మిక సంఘాల నాయకులు చెబుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.వేతనాలు తక్షణమే చెల్లించాలిజల్లేపల్లి బాబురావులి (మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు)మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేబర్ యాక్ట్ ప్రకారం నెలనెలా వేతనాలు అందించాలని, మిషన్ భగీరథ పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెపల్లి బాబూరావు డిమాండ్ చేశారు. మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు రాకపోవటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని మెయింటెనెన్స్ చేస్తున్న ఎల్ అండ్ టీ కంపెనీ తక్షణమే వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కార్పొరేటర్ బట్టపోతుల లలితారాణి చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ..



పాలేరు జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి : ఖమ్మం కార్పొరేషన్ లోని దానవాయిగూడెం59 వ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాల %శ్రీ%నందు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను కార్పొరేటర్ శ్రీమతి బట్టపోతుల లాలితా రాణి, చేతుల మీదుగా అందజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదుకొవాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్ర ఉపాధ్యాయులు, మన డివిజన్ అధ్యక్షులు నల్లూరి మధు బాబు కార్యదర్శి గంగి సర్ప కొండలు మరియు బట్టపోతుల సతీష్, గద్దం భాను మిట్టగడపాల మహేష్ , తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



మధిర జులై 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మడపల్లి గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జయప్రదం మడుపల్లి గ్రామమునకు సంబంధించిన 5దు 6రు 7డు వార్డులలో ఇంటింటికి వెళ్లి టీడీపీ సభ్యత్వాలను మధిర అర్బన్ మండల టీడీపీ నాయకులు దౌపాటి అనిల్ ఖమ్మం జిల్లా తెలుగు యువత నాయకులు ఊట్ల నవీన్ నాయకులు తోటకూర చంద్రయ్య దామచర్ల రామారావుబోడెపుడి శేషయ్య మధుసూదనరావు బోళ్ల సీతమ్మ నన్న బోయిన గోవిందు పుచ్చకాయల సరిత సూదులగుంట రామారావు వూట్ల రణధీర్, ప్రవీణ్, ఎమ్ గోపి తదితరుల ఆధ్వర్యంలో నమోదు చేయు కార్యక్రమం జాతీయ టీడీపీ అధ్యక్షుల శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ననుసరించి రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు శ్రీ బక్కని నరసింహులు పిలుపుమేరకు విజయవంతముగా నిర్వహించబడింది పార్టీ కార్యక్రమాలలో అందరూ క్రియాశీలంగా పాల్గొని పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయాలని టీడీపీ నాయకులు దౌపాటి అనిల్ కుమార్, వూట్ల నవీన్ తదుపరి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొర్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


# వెదజల్లే పద్ధతిపై క్షేత్ర ప్రదర్శన

**అధిక లాభాలు ఏవో నారాయణరావు..**




పాలేరు జూలై 20 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంచెన్నారం రెవెన్యూ గ్రామ పరిధిలో ఆళ్లగడప. రాఘవులురైతు పొలం నందు వరి నేరుగా వెదజల్లే పద్ధతిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిఎన్ వి కే నారాయణరావు పాల్గొని ప్రస్తుతం వరిలో నాటు పద్ధతి బదులు నేరుగా వెదజల్లే పద్ధతి ఎంతో మేలని తెలియజేసినారు.దీనివలన ఈ క్రింది లాభాలు ఉన్నాయని తెలిపినారు. విత్తన మోతాదు 6-8 కిలోలు ఎకరానికి సరిపోతుంది.2. కూలీల కొరతను అధిగమించి సకాలంలో పంటను విత్తుకోవచ్చు. ఈ పద్ధతి తో సమయం మరియు ఓపెట్టుబడి ఆదా అవుతుంది.4. ఈ పద్ధతి లో చేసినట్లయితే పంట 10 రోజుల ముందు కోతకు వస్తుంది.5 . ఈ పద్ధతి లో సాగు చేసినట్లయితే రెండవ పంట సకాలంలో విత్తుకోవచ్చు. ఈ పద్ధతిలో సాగు చేసినట్లయితే 5,000-6,000 రూల వరకు పెట్టుబడి ఆదా చేయవచ్చు.గత వారంలో కురిసిన అధిక వర్షాలకు సద్వినియోగం చేసుకొని దమ్ము చేసి, నేరుగా వెదజల్లే పద్ధతి లో విత్తుకోవలసిందిగా రైతులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, మండల రైతు బంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, చిలతనుప్పు. సైదులు, ఓదయ్, రామకష్ణ, అరవింద్, విఖిల, మర్గాభవాని, నసంత ఏఈవోలు, రైతు ఆళ్లగడప రాఘవులు, పాల్గొన్నారు.

### ఉమెన్స్‌రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా శ్రీనివాస్



ప్రజాపాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు మధిర సేవా సమితి ఉపాధ్యక్షులు మాజీ శివాలయం చైర్మన్ శ్రీనివాస్ కు ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత తీసుకున్నందుకు మధిరవాసిక పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మునుముందు ఎన్నో కార్యక్రమాలు సేవా చేయాలని పలువురు ప్రముఖులు కోరారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంఒంగోలు పట్టణంలో ఉమెన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ ఖలీఫా తుల్లా భాషా చేతుల మీదుగా మధిర పట్టణ వాస్తవ్యులు మధిర శివాలయం మాజీ చైర్మన్ శ్రీ లికోమటిడి శ్రీనివాసరావులి లిఉమెన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగాలి బాధ్యతలు స్వీకరించారు అనంతరం లిఉమెన్ రైట్స్ సేవ రత్న అవార్డుతో శ్రీ కోమటిడి శ్రీనివాసరావు ని సన్మానించారు సన్మాన గ్రహీత కు మధిరవాసిలిపలువురు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.

## నర్సరీ పరిశీలించిన జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఈనెల 23వ తేదీ రోజున హరితహారం లో భాగంగా జాపాల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం పనులను పరిశీలించిన మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి అనంతరం నర్సరీలోని మొక్కలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దిలీప్ కుమార్ ,ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీపీ నర్మదా, స్థానిక సర్పంచ్ నహిదా రాహుఫ్, పంది అండాలు వెంకటేష్ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు మహేష్ గౌడ్ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఎలుగందుల



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ చైర్మన్**

***నదీ నాగరికతలు మునిగిన తీరు:***

ఇలా మానేరు నది వెంట వెలసిన 30 గ్రామాలకు పైగా కొత్త ప్రాజెక్టులతో నీట మునిగి పోయాయి. నదీ నాగరికత వల్ల సింధు నాగరికథ కూడా వరదల తో ఆనాడు కొట్టుకుపోయింది. నేడు ప్రాజెక్టులతో నాగార్జున సాగర్‌లో, శ్రీరాంసాగర్‌లో, శ్రీశైలం ప్రాజెక్టులో, ఎల్లంపల్లిలో, మానేరు ప్రాజెక్టులో వేలాది గ్రామాలు మునిగిపోయాయి. చరిత్ర శిథిలాలు కూడా చాలామేరకు మునిగిపోయాయి. నష్టపరిహారం ఏ మూలకు చాలక, లక్షలాది ప్రజలు కొత్తప్రాంతం, కొత్త జీవితం వెతుక్కుంటూ నిరాశ్రయులుగా, స్వదేశీ కాందిశీకులుగా, ఎక్కడో స్థిరపడుతూ వచ్చారు. ప్రాజెక్టుల వల్ల దేశంలో నిర్వాసితులైనవారిలో ఆదివాసీలే ఎక్కువ. ఆదివాసీల్లో ప్రాజెక్టులు, గనులు, అడవుల పరిరక్షణ పేరిట 25 శాతం ప్రజలు నిర్వాసితులయ్యారు. స్వదేశంలో కాందిశీకులయ్యారు.

***జీవన విధ్వంసం:***

భారీ నీటి ప్రాజెక్టులవల్ల భారతదేశంలో ఎంతగా జీవన విధ్వంసం జరిగిందో లెక్కలకు అందదు. భాక్రానంగల్ ప్రాజెక్ట్ మొదలుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్, పోచంపాడు (శ్రీరాంసాగర్), లోయర్ మానేరు డ్యామ్ దాకా జరిగిన జీవన విధ్వంసం కొన్ని తరాలపాటు ఆయా స్థానిక ప్రజలను అభివృద్ధి పరిణామంలో వెనక్కి నెట్టివేసింది. సామాజిక అభివృద్ధికి వెలుపలివారుగా (ఎక్స్‌క్లూడ్) మారి కూలీలుగా ఇతర గ్రామాలకు వలస వెళ్లినప్పుడు బయటనుండి బతకవచ్చినవారిగా ముద్రపడి ఏ పనీ దొరకక, కునారిల్లిపోయారు. ఆయా కులవృత్తులవారికి స్వంత గ్రామం మునిగిపోవడంతో ఇతర ప్రాంతాల్లో ఆయా కులవృత్తులవారు తమ వృత్తిలో చొరబడడాన్ని అడ్డుకున్నారు.

***తరిమివేయబడ్డ ప్రజలు:***

గ్రామీణ సమాజంలో కొన్ని కుటుంబాలను, వీధులను, కులాలను కులాలవారీగా, కుటుంబాలవారీగా పంచుకుంటారు. చాకలివాళ్లకు ఇన్ని కుటుంబాలు, మంగలివారికి ఇన్ని కుటుంబాలు అని ప్రతి కులం కొన్ని కులాలకు, కుటుంబాలను హక్కుగా పొందేవారు. సుంకరితనం, నీరటికాడు, మాదిగవృత్తిలో కూడా ఇతర గ్రామాల్లో సెటిల్ అయినప్పుడు అన్ని కోల్పోయిన అనాథలుగా ఊరికి వెలుపలివారిగా బతకాల్సి వచ్చింది. అలా పదమూడు గ్రామాల వేలాది ప్రజల జీవన విధ్వంసం ఏ లెక్కలోకి అందదు. ధనిక రైతులు, కమ్మరి, కుమ్మరి, పద్మశాలి, అవుసుల, మున్నూరు కాపు, దూదేకుల, తెనుగు, గౌడ, యాదవ, కురుమ తదితర కులాలవారు ఇండ్లను కోల్పోయారు. కుల వృత్తులను కోల్పోయారు. భూమిని కోల్పోయారు. ఊరిలో ఉండే హక్కులు, స్థిర నివాసం కల్పోయారు. కులవృత్తి హక్కు కోల్పోయారు. ఇలా జరిగిపోయిన విధ్వంసంలో దేశవ్యాప్తంగా కొన్ని కోట్లమంది నిరాశ్రయులయ్యారు. కూలీలయ్యారు. వలసకార్మికులయ్యారు. వీరు స్వదేశంలో కాందిశీకులుగా బతుకుతూ వస్తున్నారు. అభివృద్ధి ఎవరికి అందిందో, ఎంత బాగుపడ్డారో గానీ, అభివృద్ధి పేరిట కోట్లాది ప్రజల జీవన విధ్వంసం కొనసాగింది. లక్షలాది గ్రామాలు నీట మునిగిపోయాయి. గనుల తవ్వకం పేరుతో వెల్లగొట్టపడ్డారు. వారి భూములు వారివి కాకుండా పోయాయి. వారి ఇల్లు వారికి కాకుండా పోయాయి. వారి నేలకింద గల భూగర్భ సంపద, నేలమీది వన సంపద వారిది కాకుండా పోయింది. చివరికి వారి వ్యవసాయ భూమి, కులవృత్తులు కూడా వారివి కాకుండా పోయాయి. రాజులు కాలంలో అడవి ప్రజలదే. అటవీ సంపద ప్రజలదే. భూగర్భ సంపద కూడా ప్రజలదే. ఆధునిక ప్రభుత్వాలు ప్రజలనుండి అన్నీ గుంజేసుకుంటున్నాయి. పోచంపాడులో మునిగిపోయిన కొన్ని గ్రామాలను జగిత్యాల తాలూకాలో సారంగాపూర్, బీర్పూర్, ధర్మపురి, దొంతాపూర్, గుట్టలపల్లిలో ప్రభుత్వం అడువులు నరికివేయగా ఏర్పడిన మైదానంలో ఇండ్ల స్థలాలు ఇచ్చారు. కొన్ని భూములు ఇచ్చారు. వారు వెల్లగొట్టబడిన అవే గ్రామాల పేరుతో కొన్ని వాడలు, గ్రామాలు వెలిశాయి. మానేరు డ్యాం కింద పోయినప్పుడు అది కూడా లేదు. నాగార్జునసాగర్‌లో మునిగిన వందలాది గ్రామాల్లో 42 గ్రామాల ప్రజలకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదు. వారు ఏమైపోయారో, ఎవరూ పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టులో మునిగిన మహబూబ్‌నగర్ జిల్లా గ్రామాల ప్రజల వలసబాట లోకానికి తెలిసిందే. పాలమూరు లేబర్‌గా దేశం పట్టుకొని తిరిగారు. లోయర్ మానేరు డ్యాంలో మునిగిన గ్రామాలకు అందిన పరిహారం వారి జీవితాలను నిలబెట్టలేక పోయింది. అలాంటి సంక్షుభిత, సంక్లిష్ట వాతావరణంలో మానేరులో ముంపుకు గురవుతున్న గ్రామాలన్నిటినీ పర్యటించాను. ఆ అనుభవాలు జీవితంలో మరచిపోలేనివి. ఘంటా చక్రపాణి ఈ జీవన విధ్వంసం పై రాసిన సెమినార్ పేపర్ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ముంపుకు గురైన ప్రజల పట్ల తీసుకోవాల్సిన పథకాల రూపకల్పనలో అది ఎంతగానో ఉపయోగపడింది. ఆ బాధ చక్రపాణికి అర్థమైంది. ఎందుకంటే ఆయన ఊరు యాస్వాడ మానేరులో ముంపుకు గురైంది.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## జూబ్లీహిల్స్ క్రికెట్ టోర్నమెంట్ లో సినీతారల సందడి....




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఏ మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో రహమత్ నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ లో నిర్వహిస్తున్న నాక్ అవుట్ క్రికెట్ టోర్నమెంట్ లో సినీనటులు అడవి శేషు, డిజె టిల్లు ఫేమ్ జొన్నలగడ్డ సిద్దార్థ్, మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు,సినీ నిర్మాత చినబాబు సందడి చేశారు.టోర్నమెంట్ ను ప్రారంభించి, ఆటగాళ్ళ పరిచయ కార్యక్రమం అనంతరం వారు కాసేపు ఆటవిడుపుగా క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా అడవి శేషు మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో ఇంతమంచి గ్రౌండ్ లు లేవని 9 ఎకరాల స్థలంలో యువత కొరకు ఈ అందమైన మైదానాన్ని ఏర్పాటు చేసి కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఇంత గొప్ప టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాగంటి గోపినాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు.మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు మాట్లాడుతూ సిటీ లో అత్యంత ఎత్తు లో ఉన్న ఈ ప్రదేశం లో ఇంత మంచి మైదానాన్ని మాగంటి గోపినాథ్ ఏర్పాటు చేశారన్నారు. భవిష్యత్తు మొత్తం యువతదే నని ఇటువంటి అవకాశాలను యువత వినియోగించు కోవాలన్నారు.డిజే ఫేమ్ సిద్దార్థ మాట్లాడుతూ ఇండియా లో యువత కు క్రికెట్ అంటే ఎక్కువ ఇష్టమని,కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా 130 జట్లతో గోపినాథ్ నిర్వహిస్తున్న ఇంత గొప్ప టోర్నమెంట్ ను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు సి ఎన్ రెడ్డి, రాజ్ కుమార్ పటేల్, దేదీప్య, మన్నే కవిత,వనం సంగీత లతో పాటు సినీ నిర్మాత చినబాబు స్థానిక టి ఆర్ ఎస్ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

**ఇబ్రహీంపట్నం మండలంలో విద్యా సంస్థల బంద్ సంపూర్ణం**
**ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుంది**



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఎక్కడ కూడా పటిష్టంగా అమలు చేసే పరిస్థితి లేదన్నారు. ప్రైవేటు విద్యా వ్యాపారం యదేచగా సాగుతున్న ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల ప్రైవేటు విద్యా దోపిడీకి గురవుతున్నదాని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను విచ్చిన్నం చేయడం కోసం జాతీయ విద్యా విధానం 2020 ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ ఇప్పటికీ రాకపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని, కనీసం మౌలిక సదుపాయాలు కల్పించే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోవడం కెసిఆర్ ప్రభుత్వ ద్వందనీతికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న డీఈవో ఎంఈఓ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిని భర్తీ చేయకుండా కనీసం పాఠశాల పరిశుభ్రతను కాపాడే స్కావెంజర్స్ ని కూడా నియమించకుండా పాలన చేయడం కెసిఆర్ ద్వందనీతి పాలనకు నిదర్శనం అన్నారు. మన ఊరు మనబడి పథకంలో అన్ని ప్రభుత్వ పాఠశాలను తక్షణమే చేర్చి, సరిపడా నిధులను విడుదల చేయాలని, కార్పొరేట్, ప్రైవేటు ఫీజుల నియంత్ర చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లోఎస్ యఫ్ ఐ ఇబ్రహీంపట్నంఅధ్యక్ష కార్యదర్శలు ఏర్పుల తరంగ్ మద్దెల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్ జగదీశ్ నాయకులు వర్షిత్ వినోద్ శ్రవణ్ విక్రమ్ ఆకాష్ వంశీ విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నియోజకవర్గంలో అకస్మిక పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై ఏర్పాట్లు

## పరిశీలిస్తున్న తెరాస రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటీ)



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :ఈనెల 24వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 23వ తేదీన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని కాగజ్ ఘట్ గ్రామ పరిధిలో పాల్గొనే హరితహారం కార్యక్రమ స్థలాన్ని పరిశీలించి, అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని గురునానక్ కళాశాలలో నిర్వహించే రక్తదాన శిబిరం స్థలాన్ని మంచాల ఎంపిపి నర్మద లచ్చిరం టిఆర్ఎస్ పార్టీ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్ గురునానక్ వైస్ చైర్మన్ కోహ్లీ తో కలిసి పరిశీలించిన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి. అనంతరం ఏరుపట్ల పై స్థానిక నాయకులతో చర్చించన బంటీన్న. మంత్రి కేటీఆర్ మీటింగ్ స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన అధ్యక్షులు జేర్కొని రాజు,నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, టిఆర్ఎస్ పార్టీ మంచాల మండల యువజన విభాగం అధ్యక్షులు బద్రినాథ్ గుప్తా, జిల్లా యువత నాయకులు యండి జాని పాష,పసుల చంద్ర కాంత్,మంచాల విద్యార్థి విభాగం అధ్యక్షులు బొట్టు ప్రవీణ్ నాయక్, జాపాలు ఉప సర్పంచ్ మల్లప,నాయకులు దేవేందర్ గౌడ్,పూజారి భిక్షపతి ముదిరాజ్,బిన్ సతీష్,వీరిష్,విజయ్,నిఖిల్, మధు,గౌడ్, కేశవ్, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తులపై పెంచిన

## జిఎస్‌టిని తగ్గించాలని నిరసన: ఎమ్మెల్యే డా. సంజయ్




జగిత్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ తహసిల్ చౌరస్తా లో టీఆరెఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పాలపై మరియు పాల ఉత్పత్తులపై పెంచిన 5 శాతం జిఎస్ టి ని తక్షణమే తగ్గించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టగా జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, లైబ్రరీ చైర్మెన్ డా.చంద్ర శేకర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, ఎంపీపీ లు, జెడ్పీటీసీ, పాక్స్ చైర్మెన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసి లు, రైతు బంధు సమితి నాయకులు, ఎఎంసి, పిఏసిఎస్ డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ హోదాల్లో ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ చిన్న రాష్ట్రం అయిన కేంద్ర ప్రభుత్వం నికి టాక్స్ రూపం లో అత్యధిక నిధులు అందజేస్తున్నమని అన్నారు. పాల పదార్థాలు మానవ ఆరోగ్యానికి ఉపయోగపడతాయి అని, అలాంటి పాల ఉత్పత్తుల పై జిఎస్ టి ద్వారా ఆరోగ్యాన్ని దెబ్బ తీయటమేనని అన్నారు. స్థానిక బీజేపీ ఎంపి లు ఇక్కడి సమస్యలు పిఎం దృష్టికి తీసుకెళ్ళి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రూపాయి పతనం ద్వారా దేశం విలువ కూడా పతనం అయినట్లే నని అన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ దోరణి వల్ల పెట్రోల్, గ్యాస్ ధరలు పెంపు ద్వారా సామాన్యుల నడ్డి విరిచే ప్రయత్నం అని,పాల పై కూడా జిఎస్ టి పెంచడం ద్వారా సాధారణ మధ్యతరగతి ప్రజల కు ఇబ్బంది అని, పేద వారి పొట్ట కొట్టి పెద్దోళ్ల కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందని, సామాన్యుడు ఉదయాన్నే పాలు, చాయి తాగితేనే రోజు పనులు మొదలు అవుతాయి అని అన్నారు.

## నెక్లెస్ రోడ్ ఇందిరమ్మ విగ్రహం నుండి ఈడి కార్యాలయం ముందు ధర్నా ఉన్నందున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలి



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూలై 21న సోనియాగాంధీ పిలుపుమేరకు ఈ.డి ఆఫీసుకు విచారణకు వెళున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కుట్రలను నిరసిస్తూ రేపు అనగా గురువారం ఉదయం 10:00 గం.లకు హైదరాబాద్ లో నెక్లెస్ రోడ్ ఇందిరమ్మ విగ్రహం నుంచి ఈ.డి కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా ఉంది. , ఎంపీ %డ% పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారు.కావున మన ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని నాలుగు మండలాలు మరియు నాలుగు మున్సిపాలిటీల కి సంబంధించిన ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు..అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభ్యత్వ ఎన్రోలర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :ముఖ్యమంత్రి సహాయనిధి పథకము ద్వారా గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తికి ఎమ్మెల్సీ డాక్టర్ మహేందర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 55 500 రూపాయల చెక్కును అయినల్లి గ్రామానికి చెందిన వరుణ్ కుమార్ ఎమ్మెల్సీ కార్యాలయంలో అందజేశారు ఈ కార్యక్రమంలో తాండూర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రవీందర్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ప్రజలు ఆరోగ్య సమస్యలు ఉంటే లబ్ధి పొందాలని కోరారు.

## పారిశుద్ధ్య కార్మికునికి ఆర్థిక సహాయం అందజేత



జన్నారం, జూలై 20, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి–రాంపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుడైన వెలుపుల నత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని గల్ఫ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లేడ భూమయ్య బుధవారం అన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కార్మికులు సమితి జిల్లాలో కాకుండా ఎన్నో సంవత్సరాలుగా గ్రామాలలో పెద కుటుంబాలకు సేవలు అందిస్తుమన్నారు, చాలి చాలనీ వేతనంతో పారిశుద్ధ్య కార్మికుడైన వెలుపుల సత్తయ్య జీవన్నాని కొన్నసాగిస్తున్నారు, విధి నిర్వహణ సమయంలో తన కన్నుకు గాయం కావడంతో కన్ను కోల్పోయిన్నారు, ఆర్థిక స్తోమత లేకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పారిశుద్ధ్య కార్మికుడైనా మన కార్మికుడే అనే భావనతో ఏ కార్మిడుడైన కష్టాల్లో వున్నా అందుకుంటాం అని కన్ను చికిత్స కోసం గల్ఫ్ కార్మిక సంస్థ సభ్యులు గ్రామ కమిటీ సమక్షంలో పన్నెండు వేల ఐదువందల రూపాయలు సహాయం తో ఆర్థిక సహాయం అందజేశారు, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని, పారిశుద్ధ్య కార్మికులకు విధి నిర్వహణలో గాయ పాడినచో ప్రభుత్వంమే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సంద సుదర్శన్, గ్రామ శాఖ అధ్యక్షులు సంతపురి రమేష్, రీసంతపురి రాజేష్, కొత్తకొండ శేఖర్, పుణ్ణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్ల లబ్దిదారులకు తక్షణ సాయం: ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, జులై 20 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ మరియు అర్బన్ మండలానికి చెందిన లబ్దిదారులకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాక్షికంగా దెబ్బతిన్న 49 ఇండ్లకు తక్షణ సాయంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన మొత్తాన్ని 49 మంది లబ్దిదారులకు పట్టణ ఎస్.వి.ఎల్.ఆర్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ భోగ శ్రావణి ప్రవీణ్, జెడ్పీటీసీ మహేష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ ధరల పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం



కోరుట్ల, జూలై 20 (ప్రజా పాలన ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరకులు అయినా పాలు పెరుగు బియ్యం వంటి ఆహార పదార్థాలపై 5% జిఎస్టి పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని, వెంటనే ఈ వ్యతిరేక విధానాలను ధరల పెంపులను వెనక్కి తీసుకొని ధరలు తగ్గించాలని లేనిపక్షంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యతిరేకంగా నిరసన ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తూ పేదల పైన పన్నులను విధించి సామాన్య ప్రజలపై అధిక భారాన్ని మోపే కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు నిరసన తెలుపుతూ కోరుట్ల పట్టణ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుట్ల ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రైతు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు, ఎంపీపీ తోట నారాయణ, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కోరుట్ల టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్,మరియు ఇతర కౌన్సిలర్లు సర్పంచులు, ఉప సర్పంచులు కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయ 2 ని ఇంగ్లీష్ లో విడుదల చేయమన్న స్వామిజీ!



నిఖిల్ హీరోగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందిన కార్తికేయ చిత్రం సూపర్ హిట్ గా నిలిచిన విషయం తెల్సిందే. అందుకే కార్తికేయ కు సీక్వెల్ గా కార్తికేయ 2 ని రూపొందించారు. ఈ వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న కార్తికేయ 2 సినిమా పబ్లిసిటీ కార్యక్రమాల హడావుడి మామూలుగా లేదు. చిత్ర యూనిట్ సభ్యులు అన్ని విధాలుగా సినిమా ను జనాల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఇస్కాన్ టెంపుల్ ను యూనిట్ సభ్యులు సందర్శించి అక్కడ స్వామిజీలకు సినిమా యొక్క ట్రైలర్ ను చూపించడంతో పాటు పోస్టర్ లను చూపించారట. సినిమా యొక్క కథను కూడా వినిపించిన యూనిట్ సభ్యులు ఇస్కాన్ టెంపుల్ లో స్వామిజీలతో మాట్లాడారట. ఆ సమయంలో ఇస్కాన్ టెంపుల్ సహ అధ్యక్షుడు అయిన బ్రిందావన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారట. ఆయన మాట్లాడుతూ.. సినిమా లో సనాతన ధర్మం గురించి చాలా చక్కగా చెప్పారు. కనుక మన సనాతన ధర్మ గురించి ప్రపంచంకు తెలియాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ సినిమా ను ఇంగ్లీష్ లో డబ్ చేసి విడుదల చేయాలని సూచించారట. హాలీవుడ్ ప్రేక్షకుల వరకు ఈ సినిమాను చేరవేస్తే హిందూ సాంప్రదాయం మరియు సనాతన ధర్మ గురించి అందరికీ తెలుస్తుందని ఆయన పేర్కొన్నారట. సినిమా విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సినిమా టాక్ ను బట్టి ఇంగ్లీష్ లో విడుదల విషయమై యూనిట్ సభ్యులు ఆలోచించే అవకాశం ఉందని తెలుస్తోంది. సినిమా పై యూనిట్ సభ్యులు చాలా పాజిటివ్ గా కనిపిస్తున్నారు. కార్తికేయ సినిమా తో పోల్చితే ఈ సినిమా అంతకు మించి రెట్టింపు స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం ను యూనిట్ సభ్యులు వ్యక్తం చేశారు. ఈ సినిమా లో నిఖిల్ కు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటించింది. కీలక పాత్రలో కార్తికేయ 1 లో హీరోయిన్ గా నటించిన స్వాతి రెడ్డి కూడా కనిపించబోతుందనే వార్తలు ఆ మధ్య వచ్చాయి. కాని ఆ విషయంలో యూనిట్ సభ్యుల నుండి ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. సినిమా ట్రైలర్ విడుదల అయిన తర్వాత అంతా కూడా సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## వ్యక్తిగా ఇప్పుడు చాలా మారాను: నాగ చైతన్య



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య గత కొంతకాలంగా వరుస విజయాలతో దుకుపోతున్నాడు. సినీ కెరీర్ సక్సెస్ ఫుల్ గా సాగుతుండగా.. చై వ్యక్తిగత విషయంలో మాత్రం ఎవరూ ఊహించని సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్య సమంతతో విడాకులు తీసుకున్నారు. ఈ క్రమంలో అతను మరో హీరోయిన్ తో సంబంధం కలిగి ఉన్నాడని రూమర్స్ వచ్చాయి. అయితే చై మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా కెరీర్ మీదే ఫుల్ ఫోకస్ పెట్టినట్లు అర్థం అవుతోంది. నాగచైతన్య హీరోగా విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన "థాంక్యూ" సినిమా విడుదలకు సిద్ధమైంది. దిల్ రాజు నిర్మాణంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 22న థియేటర్లలోకి వస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. చైతన్య కూడా వరుస ఇంటర్వ్యూలతో సందడి చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అక్కినేని వారసుడు పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. 'థాంక్యూ' కథ గురించి దర్శకుడు విక్రమ్ – రచయిత బి.వి.ఎస్. రవి – నిర్మాత దిల్ రాజు చెప్పినప్పుడు నాలో ఒక ప్రత్యేకమైన ఆసక్తి కలిగింది. ఇలాంటి కథల్ని విక్రమ్ చాలా బాగా డీల్ చేస్తుంటారు. 'మనం' సినిమాని ఓ కథలా చెప్పుకొంటే సింపుల్ గానే ఉంటుంది. కానీ దాన్ని విక్రమ్ ప్రెజెంట్ చేసిన తీరు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఈ సినిమాలోనూ ఆ మ్యాజిక్ కనిపిస్తుంది అని నాగచైతన్య తెలిపారు. 16 ఏళ్ల టీనేజ్ కుర్రాడి నుంచి 36 ఏళ్ల వ్యక్తి వరకు నాలుగైదు దశల్లో ఈ సినిమాలో నా పాత్ర కనిపిస్తుంది. శారీరకంగా మానసికంగా పలు రకాలుగా ఛాలెంజింగ్ గా అనిపించిన చిత్రమిది. అయితే 16 ఏళ్ల కుర్రాడి లుక్ కోసం చాలా కష్టపడాల్సి వచ్చింది. ఆ పాత్ర కోసం చాలా బరువు తగ్గాను. మూడు నెలలపాటు వర్కవుట్ చేయడంతో పాటుగా కొన్ని వర్క్ షాప్స్ కూడా చేశామని చైతూ చెప్పారు. ఇందులో నేను మహేష్ బాబు అభిమానిగా కనిపిస్తాను. ప్రత్యేకమైన టైమ్ లైన్ లో నడిచే కథ కాబట్టి ఆ రోజుల్లో వచ్చిన మహేష్ సినిమాల్ని కవర్ చేస్తూ స్క్రీన్ ప్లే సాగుతుంది. 'ప్రేమమ్' సినిమాలో మూడు దశల్లోని ప్రేమకథలు కనిపిస్తే.. ఇందులో జీవితానికి సంబంధించిన కథ కనిపిస్తుందని అన్నారు. థాంక్యూ సినిమాలో నటిస్తూ వ్యక్తిగా చాలా మారానని చైతన్య చెప్పారు. ఇంతకుముందు తాను ఎక్కువగా మాట్లాడేవాడిని కాదని.. మనసులో ఉన్న విషయాల్ని సగమే బయటికి చెప్పేవాడినని.. కానీ ఇప్పుడు ఫ్యామిలీ మరియు ఫ్రెండ్స్ వద్ద ఏదైనా అనిపిస్తే ఓపెన్ గా చెప్పేస్తున్నానని అన్నారు. అమీర్ ఖాన్ తో కలిసి 'లాల్ సింగ్ చద్దా' సినిమా చేయడం గురించి మాట్లాడుతూ.. ఆయనతో ప్రయాణం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ సినిమా చిరంజీవి సమర్పణలో రిలీజ్ అవుతుండటం ఆనందంగా ఉంది అని నాగచైతన్య చెప్పారు. కొత్తగా హిందీ సినిమాలేవీ ఒప్పుకోలేదని.. ముందు తనను బాలీవుడ్ ప్రేక్షకులు యాక్సెప్ట్ చేయాలని.. అప్పుడే హిందీ చిత్రాల గురించి ఆలోచిస్తానని తెలిపారు. కరోనా కారణంగా ఇంట్లో కూర్చుని సినిమాని ఆస్వాదించడం అలవాటైంది. అందులో తప్పేమీ లేదు. టైం అలా మార్చింది. ఇప్పుడు పరిశ్రమగా మేం దానికి తగ్గట్టుగా మారాలి. ప్రేక్షకుడిని మళ్లీ థియేటర్కి తీసుకురావాలంటే దానికి తగ్గట్టుగా కంటెంట్ సిద్ధం చేయాలి. ట్రైలర్ టీజర్లోనే ఓ ప్రత్యేకతని చూపించాలి అని అన్నారు. సినిమాపై పెట్టుబడి తీరు కూడా మారాలి. అందరూ తమ రెమ్యునరేషన్లను లాభాల నుంచి తీసుకునేలా మాట్లాడుకోవాలి. ఓటీటీల్లో రిలీజ్ చేయడంపైనా అందరూ మాట్లాడుకొని ఓ నిర్ణయం తీసుకోవాలి అని చైతూ అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా వెంకట్ ప్రభుతో చేస్తున్న సినిమాలో పోలీస్ గా కనిపించనున్నట్లు వెల్లడించారు. 'దూత' వెబ్ సిరీస్ లో తన భాగం షూటింగ్ పూర్తయిందని నాగచైతన్య తెలిపారు.

## ఓటిటిలో మాధవన్ "రాకెట్రి" రిలీజ్ డేట్ వచ్చేసింది.!



మన సౌత్ ఇండియన్ సినిమా దగ్గర ఉన్నటువంటి పలువురు వెర్సటైల్ నటుల్లో కోలీవుడ్ స్టార్ నటుడు మాధవన్ కూడా ఒకరు. అయితే నటుడుగా తెలుగు సహా తమిళ్ లో పలు సినిమాలతో ఆకట్టుకున్న మాధవన్ తన డ్రీం ప్రాజెక్ట్ గా చేసిన లేటెస్ట్ చిత్రమే "రాకెట్రి – ది నంబియార్ ఎఫెక్ట్". కొన్ని నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని మాధవన్ నే స్వీయ దర్శకత్వం మరియు నిర్మాణం వహించి ప్రధాన పాత్రధారునిగా నటించారు. అయితే పాన్ ఇండియా లెవెల్లో థియేటర్స్ లో రిలీజ్ అయ్యి మంచి ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు ఓటిటి లో స్ట్రీమింగ్ కి రావడానికి సిద్ధం అయ్యింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న ప్రముఖ ఓటిటి సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు ఈ చిత్రాన్ని ఈ జూలై 26 నుంచి స్ట్రీమింగ్ కి తీసుకురాబోతున్నట్టు తెలిపారు. మరి తమిళ్ సహా తెలుగు హిందీ మినహా ఇతర దక్షిణాది భాషల్లో ఈ చిత్రం అయితే స్ట్రీమ్ కానుంది. మరి ముందు మిస్ అయ్యిన వారు అయితే ఈసారి చూడొచ్చు.

## 'బబ్లీ బౌన్సర్' తమన్నా రెడీ.. ఇదేదో కొత్తగా ఉందే!




మిల్కీ బ్యూటీగా తనకంటూ ఒక స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్న తమన్నా ఇటీవల కాలంలో అగ్ర హీరోలతో అనుకున్నంతగా అవకాశాలు అందుకోవడం లేదు. ఇక ప్రస్తుతం ఆమె ఫోకస్ ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ సినిమాలపై పడింది. సినిమాలలో మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయాలని కూడా తమన్నా ఎక్కువగా ఆలోచిస్తున్నట్లు అర్థం అవుతుంది. ఇక త్వరలోనే ఒక సరికొత్త కాన్సెప్ట్ తో రూపొందుతున్న ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటివరకు ఎవరు కూడా పెద్దగా ట్రై చేయని బౌన్సర్ తరహా కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల కాలంలో స్టార్ సెలబ్రిటీలకు ప్రత్యేకంగా సెక్యూరిటీగా బౌన్సర్స్ ఉంటున్న విషయం తెలిసిందే. అయితే అందులో ఎక్కువగా మగవాళ్ళు ఉంటుంటారు. కానీ ఈసారి ఒక అమ్మాయి ఉంటే ఎలా ఉంటుంది. ఇక అందులో కూడా అందమైన అమ్మాయి మరింత పవర్ఫుల్గా కనిపిస్తే ఏ విధంగా ఉంటుంది అనే తరహాలో ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది. దర్శకుడు మధుర్ భండార్కర్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాను స్టార్ స్టూడియోస్ జంగ్లీ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక బాబ్లీ బౌన్సర్ 23 సెప్టెంబర్ 2022న డిస్నీం హాట్స్టార్లో హిందీ తమిళం మరియు తెలుగులో విడుదల కానుంది. ఇక తమన్నా ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ అయితే వస్తోంది. నార్త్ ఇండియాలో నిజమైన 'బౌన్సర్ టౌన్' బ్యాక్ డ్రాప్ లో సెట్ చేయబడిన ఒక కామెడీ డ్రామాగా ఈ సినిమా రానుందట. అసోలా ఫతేపూర్ గా తమన్నా భాటియాను బాబ్లీ బౌన్సర్గా మునుపెన్నడూ చూడని లోక్ చూస్తారట. ఇక సౌరభ్ శుక్లా అభిషేక్ బజాజ్ మరియు సాహిల్ వైద్ కీలక పాత్రలలో నటించారు. అయితే మొదట ఈ సినిమాను థియేటర్ లోనే విడుదల చేయాలని అనుకున్నారు. కానీ హాట్ స్టార్ నుంచి మంచి ఆఫర్ రావడంతో అందులోనే విడుదల చేసేందుకు చిత్ర నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరి ఈ సినిమాతో తమన్నా ఎలాంటి గుర్తింపును అందుకుంటుందో చూడాలి.

## రానా నాయుడు.. రిలీజ్ కోసం బిగ్ ప్లాన్!



దగ్గుబాటి హీరోలు ఎప్పటి నుంచో ఒక మల్టీస్టారర్ సినిమా చేయాలని ప్లాన్ చేసుకుంటూ వచ్చిన విషయం తెలిసిందే. గతంలోనే నిర్మాత సురేష్ బాబు ప్రముఖ దర్శకులతో కూడా చర్చలు జరిపారు. ఎలాగైనా తన తమ్ముడు వెంకటేష్ ను అలాగే కొడుకు రానా దగ్గుబాటిని వెండితెరపై అద్భుతంగా ప్రజెంట్ చేయాలి అని అనుకున్నారు. కానీ సరైన స్క్రిప్ట్ సిద్ధం కాకపోవడంతో సురేష్ బాబు ఎక్కువగా ఆలోచించలేకపోయారు. అయితే రానా దగ్గుపాటి సలహా మేరకు వెబ్ సిరీస్ ద్వారా వీరిద్దరూ కలిసి నటిస్తూ ఉండడం విశేషం. అమెరికన్ క్రైమ్ డ్రామా రే డొనోవన్ ఆధారంగా తెలుగు నేటి వీటికి తగ్గట్టుగా నిర్మించిన రాణానాయుడు వెబ్ సిరీస్ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నెట్ ఫ్లిక్స్ ఎంతో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు పై అంచనాలు కూడా గట్టిగానే ఉన్నాయి. మొదటిసారి వెంకటేష్ తో పాటు రానా కూడా వెబ్ సిరీస్లో నటిస్తూ ఉండడం ఆసక్తికరంగా మారింది. ఇక ఈ సీరిస్ విడుదల ఎప్పుడు అవుతుంది అనే విషయంలో అనే రకాల రూమర్స్ వైరల్ అవుతున్న సమయంలో చిత్ర యూనిట్ ఇటీవల ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇక ఈ దీపావళికి ఈ వెబ్ సిరీస్ ను గ్రాండ్ గా విడుదల చేయాలని అనుకుంటున్నారు. అయితే రెగ్యులర్ గా కాకుండా ఒక పెద్ద సినిమా ఎలాగైతే రిలీజ్ అవుతుందో అదే తరహాలో ప్రమోషన్స్ చేసి విడుదల చేయాలని అనుకుంటున్నారు. ఎందుకంటే ఇటీవల కాలంలో అమెజాన్ ప్రైమ్ అలాగే మరికొన్ని ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ లో బలమైన కంటెంట్ ఉన్న సిరీస్ లో వస్తున్నాయి. కాబట్టి వాటి పోటీని తట్టుకొని జనాలను ఆకర్షించాలి అంటే ప్రమోషన్స్ గట్టిగానే ఉండాలి. అందుకే నెట్ ఫ్లిక్స్ కూడా ఈ విషయంలో చాలా సీరియస్ గానే ఆలోచించినట్లుగా తెలుస్తోంది. కరణ్ అంశుమాన్ సూపర్న్ వర్మ సంయుక్తంగా దర్శకత్వం వహించిన రానా నాయుడులో మరి కొంతమంది ప్రముఖ నటనలు కూడా ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్నారు.

## తన నెక్స్ట మూవీ పై వేణు ఉడుగుల ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ వేణు ఉడుగుల విరాట పర్వం చిత్రం తో ప్రేక్షకుల నుండి, విమర్శకుల నుండి ప్రశంసల అందుకున్నారు. తాజాగా ఈ డైరెక్టర్ తన నెక్స్ట్ మూవీ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన సినిమాలలో సామాజిక సమస్యలను చిత్రీకరించడంలో ప్రసిద్ధి చెందిన ఈ డైరెక్టర్ తన నెక్స్ట్ మూవీ కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వేణు తన తదుపరి చిత్రం పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ అని ప్రకటించారు. కథ, స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని దర్శకుడు తెలిపారు. ఇది హీరో సెంట్రిక్ కమర్షియల్ సినిమా అని, ప్రజలు చూడటానికి ఇష్టపడే అన్ని అంశాలతో కూడిన చిత్రమని వేణు వెల్లడించారు. కొత్త సినిమా కల్పిత కథ అని ధృవీకరించారు. హీరో, హీరోయిన్, తదితర మరిన్ని వివరాలను ఈ నెలాఖరున ప్రకటిస్తామని తెలిపారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989